తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

RNI NO.TELTEL / 2013 /50370

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 09.12.2024 | సంపుటి : 11 సంచిక : 146 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



## తెలంగాణ తల్లి

ప్రారంభకులు :
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్, 2024
సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# 'అగ్ని'లో రియల్ ఫైర్ ఫైటర్స్‌ను చూస్తాం





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఎక్కడినైనా అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ స్టేషన్ నుంచి మంటలు ఆర్పే ఫైర్ ఇంజన్ టింగ్ టింగ్ గంట కొడుతూ ఒక వ్యాన్ వస్తుంది. అందులో నుంచి మంటలు ఆర్పే సిబ్బంది దిగి పెద్ద పెద్ద పైప్ ల ద్వారా నీళ్ల తో మంటలు ఆర్పుతారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడుతారు. గాయపడే వారు గాయపడుతారు, ఊపిరి కోల్పోయే వారు కోల్పోతారు. సమాజం లో ఫైర్మెన్ ల రిస్కీ జాబ్ గురించి అంతగా చాలా మందికి తెలియదు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజెన్ కోసం ఫోన్ చేస్తాం! ఇంజన్ వచ్చిందా లేదా, చూస్తాము! వారు చేసిన కృషికి విలువ ఉండదు! నిజానికి వాళ్ళు రియల్ హీరోలు. ఆ రియల్ హీరోల స్టోరే 'అగ్ని' రాహుల్ డోలకియా రచించి, దర్శకత్వం వహించిన సినిమా ఇది




**ఫైర్ ఫైటర్స్ జీవితం ఉంది సినిమాలో..**

ఫైర్ ఫైటర్ల జీవితాలకు సంబందించిన సినిమా ఇది. ప్రతీక్ గాంధీ, దివ్యందు, ఉదిత్ ఆరోరా, జితేందర్ జోషి తదితరులు నటించిన ఈ సినిమా ను నడిపిన తీరు అద్భుతంగా ఉంటుంది. ఫైర్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ పాత్ర ను చాలా బాగా చూపారు. నటులు అందరూ, తమ, తమ పాత్రల్లో జీవించారు. భవనాలను కాల్చడం, వాటిపైన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్, కాలిపోయిన వాటిని బిల్డర్ లు కొనుగోలు చేయడం, దీని మీద అసలు అవి కాలుతున్నాయా, లేక వాటిని కాల్చుతున్నారా? అనే విషయం మీద విచారణలు, కేసుల నమోదు, పలువురికి అరెస్ట్ లు, ఒక బిల్డింగ్ లో ఒక ఫైర్ ఫైటర్ మృతి, ఇలా చాలా ఎమోషనల్, ఫ్యామిలీ సీన్స్ సినిమాలో అడుగడుగున కనిపిస్తాయి. సినిమాలో ఒక్క పాట లేకున్నా బ్యాక్ రౌండ్ మ్యూజిక్ బాగున్నది. కెమెరా బాగున్నది. అగ్ని ప్రమాదాల్లో కి సిబ్బంది వెళ్లడం, అక్కడ సాహస చర్యలు, ప్రాణాలను అడ్డుపెట్టి పలువురికి ని కాపాడడం, అందులో సిబ్బంది గాయపడడం, మరణించడం, వారి కుటుంబాల ఘోష, సీన్లు పండించారు. ప్రతీ దృశ్యం గుండెలకు హద్దుకునే విధంగా ఉన్నది. సినిమా ప్రస్తుతం ఓటిటిలో ఉన్నది, నెట్ ఫ్లిక్స్ లో చూడవచ్చు! ఒక అద్భుతమైన సినిమా! తండ్రి, బిడ్డల, బావా, బామ్మర్థుల సెంటిమెంట్, తాను ప్రేమించిన తోటి అధికారి అగ్నిప్రమాదం లో మరణించినపుడు, ఆ మహిళా అధికారిగా నటించిన సైయామి ఖేర్ ఫీలింగ్స్ అద్భుతంగా పండాయి. అమె నటన అద్భుతం, ప్రతీక్ గాంధీ భార్య పాత్రలో నటి భామిని ఓజా నటన చాలా నాచురల్ గా ఉంది. అమె తన పాత్రలో జీవించారు.చాలా చోట్ల నవ్వు ఆపుకోలేని దృశ్యాలు, డైలాగులు కూడ సినిమాలో ఉన్నాయి. ప్రతీక్ గాంధీ ఫైర్ చీఫ్ ఆఫీసర్ పాత్రలో జీవించాడు.పోలీస్ ఆఫీసర్ పాత్రలో దివేందు నటన చాలా బాగుంది.ఫైర్ విభాగం చీఫ్ కు పోలీస్ అధికారికి ఒక్క క్షణం పడదు,కాని వారి భార్యలు మంచి స్నేహితులుగా కలిసి ఉంటూ బ్యాలన్స్ చేస్తూ ఉంటారు. ప్రతీక్ కొడుకు పాత్ర కూడా వేసిన బాలుడి నటన బాగుంది. సినిమాలో క్లైమాక్స్ సీన్ లో పోలీస్ అధికారిని మంటల్లోనుంచి ప్రతీక్ గాంధీ కాపాడి తీసుకొచ్చే దృశ్యం బాగుంది. ఎవరికి వారే పోటీపడి నటులు పని చేసారు. కొంత రాజకీయం కూడ సినిమాలో కనిపిస్తుంది. సినిమాలో అసలు ముంబై లో భవనాలకు అగ్గి పెడుతున్న వ్యక్తి ఒకరు ఉంటారు. అది చెప్పేస్తే సినిమా 'అగ్ని' మజా పోతుంది. అందుకే సినిమా చూడాలి. బాలి వుడ్ నుంచి చాలా రోజుల తర్వాత ఒక స్ట్రేట్, మంచి హిందీ సినిమా వచ్చింది!అగ్ని సినిమా కథ రాసిన డోలకియా నే డైరెక్టర్ కాబట్టి, సినిమాను ఎక్కడ డల్ గా కనిపించనీయకుండా నడిపించాడు. స్క్రీన్ ప్లే బాగుంది. ఇంటిల్లి పాది చూడాల్సిన మంచి సినిమా 'అగ్ని'మనం నిత్యం మన పట్టణంలో చూసే, మనకు కనిపించే అగ్ని మాపక కేంద్రం సిబ్బంది, అధికారుల జీవితాలకు అద్దం పట్టే సినిమా ఇది! ఇందులో అన్ని కోణాలు ఉన్నాయి.భారీ బడ్జెట్ సినిమాల్లో మాదిరి ఒక్క హీరో వెయ్యి మందిని కొట్టుడు, చంపుడు, అశ్లీల దృశ్యాలు ఇందులో లేవు. అసలు పాటలే లేవు. తప్పక చూడాల్సిన సినిమా 'అగ్ని' నెట్ ఫ్లిక్స్ ఓటిటిలో ఉన్నది.

# అవినీతి ఎక్కడ లేదు..?

అవినీతి ఎక్కడ లేదు? గుర్తించడం కష్టం, అవినీతి అంతటా ఉన్నది. ఈ మాట అనగలం. అవినీతి, అక్రమాల ఆరోపణలు రాజకీయ నాయకుల్లో, ప్రజాప్రనిధుల్లో, అధికారుల్లో ప్రతీ చోట అవినీతిని మనం చూస్తున్నాము. జనవరి 2025 లో తన పదవి విరమణ చేయనున్న జో బైడన్ తనకుమారుడిని, మరికొందరు మిత్రులను కాపాడుకున్నారు. కేసులను ఎత్తివేయించుకున్నారు. కొత్త అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మీద కూడా కేసులు ఉన్నాయి. అటు ఉక్రైన్ ప్రధాని నేతన్యాహు మీద కూడ అవినీతి ఆరోపణల కేసులున్నాయి. బాంగ్లాదేశ్ లో అక్కడి మాజీ ప్రధాని దేశం నుంచి పారిపోయే పరిస్థితి, అటు శ్రీలంక, పాకిస్తాన్‌లో ప్రధానులు, అధ్యక్షుల మీద ఆరోపణలు వచ్చిన, జైల్లోకి వెళ్లిన పరిస్థితిని చూసాము. మనదేశంలో పలువురు సీఎం లు, మంత్రులు, ఎంపీలు అవినీతి ఆరోపణల మీద జైలుకు వెళ్లి వచ్చిన దాఖలాలు ఉన్నాయి.



నేడు ప్రపంచ యాంటీ కరప్షన్ డే

**ఇదే జాబితా..**

తమిళనాడు మాజీ సీఎం జయలలిత, ఏపీ మాజీ సీఎం జగన్ రెడ్డి, చివరికి ఝూర?ండ్ సీఎం హేమంత్ సోరెన్, బీహార్ మాజీ సీఎం లల్లూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు జైలు వెళ్లి వచ్చారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఎందరో బీజేపీ లో చేరిపోవడం తో కేసులు మాఫీ ప్లస్ పదవులు వచ్చిన వారు ఎక్కువే ఉన్నారు. అసోమ్ సీఎం హేమంత్ బిస్వ శర్మ, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్, ఇలా ఎంతో మంది ఈ జాబితాలో ఉన్నవారే!చాలా మంది మాజీ మంత్రులు, ఇప్పటి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మీద కూడ అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన కూడ జైలుకు వెళ్లి వచ్చారు. కర్ణాటక లో అయితే చాంతాడు అంతా అవినీతి ఆరోపణలు ప్రజాప్రతినిధుల మీద ఉన్నాయి. జైలుకు వెళ్లి వచ్చిన ఎందరో ఉన్నారు. తెలంగాణ లో ను ఇదే పరిస్థితి ఉన్నది. మద్యం స్కాం లో ఢిల్లీ మాజీ సీఎం కేజీరీ వాల్ జైలుకు వెళ్లి వచ్చారు. మాజీ సీఎం కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చారు.




భవిష్యత్తులో కూడ ఇలా అవినీతి అక్రమాలకు సంబందించిన కేసులలో నాయకులు బోలెడు మంది విచారణ ఏజెన్సీ లు న్యాయంగా విచారణ జరిపితే చాలా మంది అవినీతి కేసుల్లో జైలుకు పోతారు.



**అవినీతిపరులకు కొమ్ము కాస్తారు**

గౌతమ్ అదాని మీద 2000 కోట్ల లంచం ఇవ్వజూపారని నమోదు అయిన కేసు, అంతకు ముంది సెబీ చీఫ్ మాధవి బుచ్ మీద వచ్చిన అవినీతి ఆరోపణల మీద విచారణ కు కేంద్రం నో అంటున్నది. పైగా అదాని లాంటి వాడిని కాపాడే పనిలో ఉన్న కేంద్రం ను నిలదీసే విపక్ష నేత రాహుల్ గాంధీ ని దేశ ద్రోహి అంటారు. జెపిసి ఏర్పాటుకు సిద్ధం కారు, ఈడీ, సిబిఐ లాంటి కేంద్ర విచారణ ఏజెన్సీ లను తమ చెప్పు చేతల్లో నడిపిస్తున్న పరిస్థితి ఉన్నది. విపక్షాల మీద గురి పెట్టి మరీ వేదించడం, అందులో భాగం గా సోనియా గాంధీ, రాహుల్ గాంధీని సైతం విచారణ పేరిట వేదించడం చూసాము!అవినీతి అక్రమాలు, పార్టీ ఫండ్ పేరిట ఎలా బాండ్స్ రూపం లో తీసుకున్నారో దేశం చూసింది. సుప్రీం కోర్ట్ కారణం గా ఇది బంద్ అయ్యింది. అప్పటికే అధికార పార్టీ వేల కోట్లు తన అకౌంట్ లో జమా చేసుకున్నది. పీఎం కేర్ ఫండ్ లెక్కా, ఖర్చు వివరాలు నేటికి జనానికి తెలియవు! ఇలా అవినీతి కేసులలో ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడ కొందరు ఉన్నారు. నేరుగా డబ్బులు తీసుకుంటు, ఏసీబీ కి దొరుకుతున్న వారు కూడ ఉన్నారు. అవినీతి, అక్రమాలు ఒక పెద్ద వ్యాధి అయిపోయాయి. అవినీతి కంట్రోల్ మానసికంగా జరగాలి తప్ప, మౌకికంగా చెబితేనో, లేక కేసులు పెడితేనో ఆగేవి కావు!యాంటీ కరప్షన్ డే లను జరుపు కునే క్రమం లో దీని మీద మానసిక చేంజ్ కోసం చర్చ జరగాలి!కోర్ట్ లలో వీగి పోయే ఏసీబీ కేసులతో అవినీతి కంట్రోల్ సాధ్యం కాదు!ఉదాహరణ కు సింగరేణి లో సంఘాల నేతలు, కొందరు అధికారులు కార్మికుల నుంచి క్వార్టర్ కేటాయింపు పేరిట, మెడికల్ ఇనవ్యలిడేషన్ పేరిట, ట్రాన్స్ఫర్, పోస్టింగ్ పేరిట, ప్రభుత్వం లో పోలీస్ ల, ఇతర అధికారుల పోస్టింగ్స్ పేరిట కొందరు ఎమ్మెల్యే లు, పార్టీ నేతలు లంచం లక్షల్లో తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇవి ఎలా? ఎప్పుడు? కంట్రోల్ అవుతాయి?



ఎండి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# తెలంగాణ ప్రదాత సోనియమ్మ..!



తెలంగాణ అస్తిత్వం,ఆత్మగౌరవం, నిధులు,నీళ్లు నియామకాల పేరిట ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం దాదాపు 60సంవత్సరాలుగా కొనసాగింది.మొదటగా భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రకారం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లోని నిజాం పాలించిన 10జిల్లాలను వేరు చేస్తూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలని మొదలైన ఉద్యమం అవకాశవాదుల ముంగిల్లో మగ్గిపోయింది.1956లో ఆంధ్ర రాష్ట్రం హైదరాబాద్ రాష్ట్రంలో విలీనం అయిన తర్వాత ముల్కి నిబంధనలు ఉన్న వలసవాదుల పెత్తనంతో ఉద్యోగాలు స్థానికేతరుల పరమవడం జీర్ణించుకోలేదు.పెద్దమనుషుల ఒప్పందం గాలికొదిలేయడంతో 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకుంది, ప్రత్యేక తెలంగాణ కోసం నిప్పు రాజుకుంది.ఉద్యమ ఉధృతిని గమనించిన నాటి కేంద్ర ప్రభుత్వం ముల్కి నిబంధనలను బేఖాతర్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఉద్యమ కారుల పై తుపాకి ఎక్కిపెట్టింది. కాల్పులకు నిరసనగా నాడు బలహీన వర్గాల ఆత్మబంధువు కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవికి రాజీనామా చేసారు.తెలంగాణ ప్రజా సమితిని ఏర్పాటు చేసారు,హైదరాబాద్,వరంగల్ నగరాల్లో ఏకంగా కర్ఫ్యూ విదించారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యమ కారులపై కాల్పులు జరిగినాయి 369 మంది విద్యార్థుల రక్తం మాంసాలు చూడాల్సిన పరిస్థితి వచ్చింది.యుద్ధ భూమిని తలపించే విధంగా చేసిన పోరాటంలో పెద్ద ఎత్తున ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగింది.పరిస్థితి విషమించిపోకుండా నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తాయిలాలు మర్రి చెన్నారెడ్డి తో జరిగిన సారంశంతో విద్యార్థులను ఉద్యమం నుంచి పక్కకు తప్పించారు.కుట్రలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నీరుకారింది.ఏండ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ఆంధ్ర పాలకుల వివక్ష నిరంతరం కొనసాగింది.కేసీఆర్ నాయకత్వంలో ,సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ మార్గదర్శకంలో సబ్బండ వర్గాలను కదిలించింది.గల్లీ నుంచి ఢిల్లీ వరకు తెలంగాణ నినాదాన్ని వినిపించేలా చేసింది. రాష్ట్ర విభజన ప్రక్రియ లాంఛనాల తర్వాత యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్న సోనియమ్మ చిత్తశుద్ధితో ఈ దేశానికి కోడలు కావడం వల్లనే నికృష్ట రాజకీయాలకు తలొగ్గక మడమతిప్పకుండా సాకారం చేసిన తెలంగాణ దేవత.

ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు పెరగడానికి విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు వనరులు,ఆదాయం, ఖర్చు, ప్రధాన కారణం.సంస్కృతి, ఆచార వ్యవహారాల్లో తెలంగాణ ప్రాంతం వివక్షకు,దోపిడీకి గురైంది.తెలంగాణ ఆకాంక్ష ఏదో ఒకరూపంలో కనబడింది.ఇక 1996 నుండి తెలంగాణ జనసభ, దళిత బహుజన మహాసభ, తెలంగాణ మహాసభ పేరిట పేరిట అనేక కార్యక్రమాలు నిర్వహించబడినాయి. వరంగల్,సూర్యాపేట, భువనగిరి డిక్లరేషన్ ప్రజాస్వామిక తెలంగాణ కు ఆజ్యం పోసింది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటుతో, మలిదశ ఉద్యమానికి బీజం పడ్డది' కేసీఆర్ నాయకత్వంలో ఉవిళ్లూరుతున్న సమయంలో 'యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజల చిరకాలవాంఛ నేరవేరుస్తాం' అంటూ 2004లో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ కరీంనగర్ సభలో తెలంగాణ డిమాండ్‌పై తొలిసారి బహిరంగంగా స్పందించారు. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా మారాయి.ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు జరిగినాయి, మలిదశ ఉద్యమంలో రాజకీయ పార్టీలు తలొగ్గి అనుకూలంగా ప్రకటనలు చేసాయి.తదుపరి జరిగిన దుర్ఘటన వైఎస్సార్ మరణం ,రోశయ్య సీఎంగా బాధ్యతలు తీసుకోవడం లాంటి పరిణామాలతో మళ్ళీ తెలంగాణ ఉద్యమ ఉధృతంగా సాగడం, ఇదే అదనుగా తెలంగాణ వచ్చుడో,కేసీఆర్ చచ్చుడో అంటూ కేసీఆర్ ఆమరణనిరహార దీక్ష నేపథ్యంలో ,విద్యార్థుల బలిదానాలు చూసి చలించిపోయి ఇక ఆలస్యం తగదని ,సోనియా జన్మదినం రోజున ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటింప జేశారు.తెలంగాణ రాష్ట్రంపై సోనియాకు ఉన్న ప్రేమను చాటుకుంది.కానీ, ఆ తర్వాత ఆంధ్రాలో ఉద్యమం మొదలవడంతో వెనక్కి తీసుకుంది.తదుపరి వేసిన శ్రీ కృష్ణ కమిటీ, సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలు, అనేకానేక రాజకీయ కారణాలు వెరసి యూపీఏ-2 పాలన చివరి దశలో మాట తప్పకుండా తెలంగాణ ఏర్పాటుకు సోనియా నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రక్రియ పూర్తిచేసింది. తెలంగాణ ప్రజలు అవకాశవాదాన్ని వీడలేదు, తెలంగాణ ఇస్తే చాలు, రాష్ట్రమొస్తే తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని విలీనం చేస్తామని మాట తప్పినా తల్లి ఈసడించుకోలేదు.


తెలంగాణ ప్రజల "60 ఏళ్ల స్వప్నాన్ని సాకారం చేసింది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే ఇసుమంత అనుమానం లేదు. అప్పుడు కాంగ్రెస్ చేయలేని పని ఇప్పుడు చేయడం వెనుక తల్లి సోనియా పాత్ర అనిర్వచనీయమైనది.కానీ అనేక సంఘర్షణల తర్వాత తెలంగాణ కల సాకారమైంది. అందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన కేసీఆర్ పార్టీకి విజయం అందించింది. రాష్ట్రాన్ని తెచ్చిన సెంటిమెంట్ పేరుతో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను పక్కకు బెట్టి రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ ప్రదాత సోనియమ్మ నేతృత్వంలోని కాంగ్రెస్ కు 2023లో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి తెలంగాణ ఋణం తీర్చుకున్నది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఉద్యమం ఉదృతంగా ఉన్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే, కోపాలు, తాపాలు తగ్గి రెండు చోట్ల అధికారం ఉండేది,కేసీఆర్ ను నమ్మితే నట్టేట ముంచారనే ప్రచారం బలంగా నాటుకొంది. తోలి దశ తెలంగాణ ఉద్యమంలో ఇందిరా గాంధీ ప్రధానిగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా వెనుకడుగు వేసినా...రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ నష్టపోతుందని తెలిసి కూడా చిరకాల ఆకాంక్ష నెరవేర్చి, చరిత్ర గతిని మార్చిన తల్లి సోనియమ్మను జీవితకాలం మననం చేసుకోవాలి. దేశంలోనే అత్యున్నత పదవైన ప్రధానమంత్రి పదవిని మూడుసార్లు త్యాగం చేసి, ఎన్నో విషాదాలు, ఎన్నో విజయాలు, ఎన్నో అపజయాలు అంతకుమించి అత్యున్నత త్యాగాలను చేసిన సోనియాగాంధీ నిజ జీవితంలో కూడా వీరవనిత అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.ఒక్కటి చెప్పాలంటే అవకాశం ఉన్నప్పటికీ తనయుడు రాహుల్ ను కాదని,దేశాభివృద్ధి కోసం అనుభవజ్ఞుడ్కెన, నిజాయతీపరుడ్కెన ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పదవిని కట్టబెట్టిన త్యాగశీలి.మన దేశంలో పుట్టనందుకు కావొచ్చు ఇచ్చిన మాటకు కట్టుబడి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చడం,సోనియమ్మ రుణం తెలంగాణ వెలకట్టలేనిది. ఒక మార్పు కోసం తెలంగాణ సమాజం ఇచ్చిన అవకాశాన్ని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేవిధంగా తెలంగాణ పునర్నిర్మణలో బాగస్వాములు కావాలని కోరుచున్నాము



**డాక్టర్ సంగని మల్లేశ్వర్,**
**విభాగాధిపతి, జర్నలిజం శాఖ,**
**కాకతీయ విశ్వవిద్యాలయం,**
**వరంగల్,**
**సెల్-9866255355**

# వేయి పడగలు - ధర్మ దృష్టి

నిరంతర అధ్యయనం, ఆలోచన అధ్యాపనం అన్నవి పరిశోధనకు పురికొల్పుతాయి. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు ప్రయోగం కోసం కాకుండా ప్రయోజనం కోసం సాగితే అవి ఫలవంతమవుతాయి. సమాజానికి ఫత నిర్దేశం చేస్తాయి. అలాంటి విలువైన పరిశోధన చేసిన పండితురాలు, పరిశోధకురాలు నాయికోటి విద్యుల్లత గారు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన వేయి పడగలు ధర్మ దృష్టి అనే విషయాన్ని పరిశోధన అంశంగా తీసుకుని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య గారి పర్యవేక్షణలో ఎం.ఫిల్ చేసింది. విద్యుల్లత ఉపాధ్యాయు రాలుగా విధులు నిర్వహిస్తూనే పరిశోధన చేసింది కాబట్టి ఆమె విశ్లేషణ కూడా బాగుంది. కవి సామ్రాట్ విశ్వనాథకు రామాయణ కల్ప వృక్షము ఎంత పేరు వచ్చిందో రచయితగా వేయిపడగలు నవల కూడా ఆయనకు అంతే పేరు తెచ్చింది. దేశంలో ఆంగ్లేయుల పరిపాలన కారణంగా భారతీయ సంస్కృతి నాగరికతలకు విఘాతం కలుగుతుండగా మూలాలను వదులుకోలేక, అటు కొత్తను ఆహ్వానించలేక సతమతమవుతున్న సగటు మనిషి ఆవేదనకు, ఆక్రందనకు అక్షర రూపం ఇస్తూ పాఠకులను ఆలోచింపజేసిన చారిత్రాత్మక నవల వేయి పడగలు. నవలకు ఆత్మ అనదగిన ధర్మమును ఆధారంగా చేసుకుని అమృత కలశం లాంటి ఫలాన్ని సాధించిన పరిశోధకురాలు విద్యుల్లత. విషయ వివరణకై ఆమె తన పరిశోధన అంశాన్ని ఎనిమిది అధ్యాయాలుగా వింగడించింది. అందులో ఒకటి ధర్మము, రెండు వేయి పడగలు ధర్మ దృష్టి, మూడు వేయి పడగలు వర్ణ ధర్మాలు, నాలుగు వేయి పడగలు ఆశ్రమ ధర్మాలు, ఐదు వేయి పడగలు మానవతా ధర్మము, ఆరు వేయి పడగలు జాతి ధర్మం,ఏడు వేయి పడగలు స్నేహ ధర్మం, ఎనిమిది వేయి పడగలు ధర్మబద్ధ పాత్రలు అని 155 పుటలలో సిద్ధాంత గ్రంధాన్ని వెలువరించారు. ప్రముఖ సాహితీవేత్త కోవెల సుప్రసన్నాచార్య ఈ గ్రంథానికి ముందుమాట రాశారు. మొదటి అధ్యాయంలో ధారణా ధర్మః నుండి ప్రాచ్య , పాశ్చాత్య ధర్మాన్ని గురించి బహుముఖాలుగా చర్చించి చివరకు చైతన్యవంతమైన, క్రమబద్ధమైన విధానాలతో కూడిన శిష్టాచరణమే ధర్మమని నిర్వచించారు. నవల లోని ప్రధాన పాత్రలైన ధర్మారావు, అరుంధతి,రామేశ్వర శాస్త్రి, గిరిక, పసిరిక, కుమారస్వామి, ఇవి పాత్రలు కావు ప్రతీకలని వ్యాఖ్యానించారు. ఒక ధర్మముపై వేయి సంస్థలు వెలిసినట్లుగా స్వామి ఏక శరీరంపై వేయి శిరస్సులు ప్రకాశించెను అనేదానికి ప్రతీకగానే వేయిపడగలు అన్న




పేరు సార్థకమైందన్నారు. శశిరేఖ కిరీటిది దివ్య ప్రణయం కాగా రంగాజమ్మ రామేశ్వరరావుది పాతివ్రత్య ధర్మానికి ప్రతీకలని అలాగే గోపన్న సేవా ధర్మానికి ప్రతిక అని విశ్లేషించారు.వేయిపడగల స్వామి రెండు పడగలకే పరిమితం కావడం దాంపత్య జీవితానికి ప్రతీక అన్నారు. ధర్మారావు చిన్న అరుంధతిని పెళ్లాడినప్పుడు దీని ప్రస్తావన వస్తుంది. వివాహ వ్యవస్థ విచ్ఛిన్నం కానంతవరకు ఇక్కడ విలువలు కూడా పతనం కావు అన్న ప్రబోధం కూడా ఇందులో అంతర్వాహినిగా ప్రవహిస్తుంది. ఆంగ్ల విద్య వచ్చి ఆత్మవిద్యను దూరం చేయడమే కాకుండా విజ్ఞానము, వినోదము కలిసి ఉన్న వృత్తి విద్యను జ్ఞానవిద్యను దూరం చేసిందన్నారు. బ్రహ్మచర్యంలో విద్యా దీక్ష కొనసాగాల్సి ఉండగా ధర్మారావు పెళ్లి అయిన తర్వాత కూడా చదువును కొనసాగించడం వ్యవస్థలో వచ్చిన పరిణామానికి ప్రతీక అన్నారు. దాంపత్య ధర్మానికి పతాకనా అన్నట్లు ధర్మారావు అరుంధతితో నీవు మిగిలితివి నేను మిగిలితిని . ఇదియే నా జాతి శక్తి.ఇదియే నా జాతి సౌభాగ్యం అన్న మాటలు అక్షర సత్యాలు. విశ్వనాథ ఒకచోట నిద్రాహారాలు లేకుండా సంపాదించిన విజ్ఞానమంతా నా నవలలో, నా పుస్తకములలో ఉంటుంది. నిజానికి శిల్పం కానీ సాహిత్యం కానీ జాతీయమై ఉండవలెను. విజాతీయమై ఉండరాదు. వ్రాసిన వానికి చదివిన వానికి ముక్తి అన్నట్లు నాయికోటి విద్యుల్లత రాసిన ఈ గ్రంథానికి కూడా అవే మాటలు వర్తిస్తాయి. అభినందనలు.

**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
**9989148305**

## ఛీ.. ఛీ..

ఎదమీదో
వీపెనుకో
'చే' బొమ్మ
లే బుళ్లా

చూపు లెల్లా
చుర కత్తుల్
ఎద నిండా

విష విత్తుల్

నిలు వెల్లా
అవిధేయత
జాడ లేని
కని కరం

బిరుసువో
కురుచవో
తొడిగుండె

తనువులూ

పెరిగినవీ
పెనవడ్డవీ
మొఖమెల్ల
ముసిరినవి

బోడి మీసాలో
బొచ్చు గడ్డాలో
నెత్తెల్ల ఇరబోస్క

తైతక్క తుప్పులో

యూతు ఇక్కడ
పొంగే ప్రోగ్రెస్సు
పడిలేసే కెరటాల
రంకేసె రణఫోజు

ప్రగతన్నా ఇదే
స్ఫూర్తన్న ఇదే
సమరశీల పోరూ

ఇదే వీళ్ల కళ్ళకు

అడివల్లా
ఆగమైనా
ఊరంతా
బూడిదైనా

నాయక్తోడేళ్ళు
ఊర్ల బడితేమ్ ..
జనా లెల్లరినీ


శవాలు జేస్తేమ్ ..

సేతిలో సోలై
సెల్లుంటే సై
సాకేటి తండ్రై
పర్సుంటే జై

దే యల్ల
నిషా నే
బతుకెల్ల

ఖుషీ నే

యువతెట్లిది
అయితదో..?
దీని భవి తెట్ల
ఏడుస్తదో ..!?



**డా.ఇక్బాల్ పాషా**
**9440775732**
**గద్వాల్**

## సేవ

సమాజంలో సేవకుల పాత్ర కీలకమైది
సేవ అన్నదానం, రక్తదానం, నేత్రదానం
ప్రజా సేవకై స్వచ్ఛంద సంస్థలు
నిరంతర పని చేస్తూ మానవత్వం
చాటుతూ అపధ్బాంవులౌతున్నారు....

బంధాలు బంధుత్వాలు దూరమై
మనిషిని మనిషిగా చూడని కాలంలో
వృద్ధాశ్రమాలు అనాథాశ్రమాలు నడుపుతున్న
స్వచ్ఛంద సేవకుల సేవకు వందనములు.....

సేవ ఫలాలు కుంటుబ సభ్యులకు
అశీర్వచనాలుగా ఉపయోగపడుతాయి
ప్రతి ఒకరికి సేవ భావం తప్పనిసరి
మదర్ థేరిస్సా శిబి చక్రవర్తి సేవలు
ఆదర్శం నేటి తరానికి.....

యువతరం సమాజ హితం కోసం
సేవభావం అలవరుచుకుని స్వచ్ఛంద
సంస్థలలో పాల్గొనేలా తల్లిదండ్రులు
గురువులు ప్రోత్సహించాలి.

**మిద్దె సురేష్**
**కవి, వ్యాసకర్త**
**9701209355**

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
09.12.2024




# అంబరాన్ని తాకిన ప్రజాపాలన సంబురం

## ట్యాంక్‌బండ్‌పై ఎయిర్ షో అదుర్స్..




- ఆకట్టుకున్న సూర్యకిరణ్ విమానాల అద్భుత విన్యాసాలు
- కార్యక్రమాన్ని వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- అనంతరం ఎన్టీఆర్‌మార్గ్‌లో ప్రజాపాలన విజయోత్సవ సభ
- ఐమాక్స్ గ్రౌండ్‌లో అలరించిన సంగీత కార్యక్రమం




**హైదరాబాద్(జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. 15 సూర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎంతో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎయిర్ షోను వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రజాపాలన విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐమాక్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్,

మిగతా 4లో..

ధరణి పోర్టల్ నిర్వహణకు

# కొత్త యాప్, కొత్త చట్టం

## కమిటీ నివేదిక ఆధారంగా ప్రక్షాళనపై పరిశీలన



- రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తాం
- గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని.. చేసి చూపించాం
- పనిగట్టుకుని బదనాం చేసేందుకు విపక్షాల దుష్ప్రచారం
- తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం
- త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తాం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్(జనంసాక్షి):**కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు '' మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్‌ఐసీకి మార్చాం. 2020 ఆర్ వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్ వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది'' అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య

మిగతా 4లో..

తెలంగాణ తల్లి విగ్రహ రూపం

# మార్చుడు సరికాదు

- ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- హైడ్రా ముసుగులో పేదల ఆవాసాలను బుల్డోజర్లతో నిలువునా కూల్చేస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఉభయ సభల్లో ఎండగట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం మూర్ఖత్వమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. రేపటినుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో

మిగతా 4లో..





సరిహద్దుల్లో డ్రోన్ల అనుమానాస్పద కదలికలు

# భారత్‌కు సవాలే..

- బోర్డర్‌లను త్వరలో శత్రుదుర్భేద్యం చేస్తాం
- త్వరలో యాంటీ డ్రోన్ విభాగం ఏర్పాటు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):**దేశ సరిహద్దుల్లో.. ముఖ్యంగా పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి ప్రాంతాల్లో డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతాబలగాలకు సవాల్ విసురుతున్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు త్వరలో సమగ్ర యాంటీ-డ్రోన్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాజస్థాన్‌లో బీఎస్ఎఫ్ 60వ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. బలగాలను ఉద్దేశించి

మిగతా 4లో..

# ఇంటింటికీ ఇంటర్నెట్

- టీ - ఫైబర్ ద్వారా 150 రకాల పౌర సేవలు అందుబాటులోకి
- యాప్‌ను ఆవిష్కరించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేశారు
- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు
- మాకు ఉన్న వనరులతోనే ముందుకు వెళ్తున్నాం..
- త్వరలోనే రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి) :** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి

మిగతా 4లో..

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రగతి మసకబారింది



**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరిట భారాస ఛార్జ్‌షీట్‌ను

మిగతా 4లో..



రైతుల 'చలో ఢిల్లీ'

# మళ్లీ ఉద్రిక్తం

## టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు

### పలువురు కర్షకులకు గాయాలు కావడంతో పాదయాత్ర నిలిపివేత

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పంటలకు కనీస మద్దతు ధర సహా 12 డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీ పాదయాత్రను రైతు సంఘాల నేతలు తాత్కాలికంగా నిలిపివేశారు. శంభు సరిహద్దు వద్ద ఆదివారం మరోసారి పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించడం వల్ల కొందరు కర్షకులు గాయపడడమే ఇందుకు కారణం.పంజాబ్-హరియాణా సరిహద్దు శంభు మరోసారి ఉద్రిక్తంగా మారింది. చలో దిల్లీ పిలుపులో భాగంగా రైతులు తిరిగి ప్రారంభించిన పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులు బహుళ అంచెల బారికేడ్లను ఏర్పాటు చేశారు. రైతులు వాటిని దాటుకొని వెళ్లే ప్రయత్నం చేయగా- పోలీసులు వారిని చెదరగొట్టేందుకు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనలో కొందరు కర్షకులు గాయపడ్డారు. ఉద్రిక్త పరిస్థితుల

మిగతా 4లో..

# ముగిసిన అసద్ శకం

## తిరుబాటుదారుల ఆక్రమణలతో దేశం విడిచిన సిరియా అధ్యక్షుడు


- రాజధాని డమాస్కస్‌తో సహా పలునగరాలు స్వాధీనం చేసుకున్న రెబెల్స్
- నిరంకుశ పాలన నుంచి దేశానికి విముక్తి లభించిందని ప్రకటన



**డెమాస్కస్(జనంసాక్షి):**

సిరియాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. సాయుధ తిరుగుబాటుదారులు దేశ రాజధాని డమాస్కస్‌తో సహా పలు నగరాలను ఆక్రమించుకుంటుండడంతో దేశాధ్యక్షుడు బషర్ అల్- అసద్ రాజధాని విడిచి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని తిరుగుబాటుదారులు వెల్లడిస్తూ.. నిరంకుశ పాలన నుంచి సిరియా విముక్తి పొందిందని ప్రకటించారు. ''నిరంకుశ పాలకుడు అసద్ దేశం విడిచి పారిపోవడంతో.. సిరియాకు విముక్తి లభించింది. వీరి పాలనలో 50ఏళ్ల అణచివేత, 13 సంవత్సరాల దౌర్జన్యం వల్ల ఎందరో సిరియన్లు ఇతర దేశాలకు వెళ్లిపోయారు. ఈ రోజుతో మేము ఈ చీకటి కాలానికి ముగింపు పలుకుతున్నాం. సిరియాలో కొత్త శకం ప్రారంభమైంది. విదేశాల్లో ఉన్న సిరియన్లు ''స్వేచ్ఛ సిరియా''లోకి తిరిగి రావాలని కోరుతున్నాం'' అని తిరుగుబాటుదారులు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సిరియా రాజధానిని చుట్టుముట్టడం ద్వారా ఆపరేషన్ చివరి దశను ప్రారంభించినట్లు 'హయాత్ తహరీర్ అల్ షమ్' (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని తిరుగుబాటుదళాల ప్రతినిధి హసన్ అబ్దుల్ ఘనీ శనివారం ప్రకటించారు. అనంతరం వారు ఆదివారం దేశ రాజధాని డమాస్కస్‌లోకి ప్రవేశించడంతో అసద్

మిగతా 4లో..



సిరియా అధ్యక్షుడి

# విమానం కూల్చివేత?

## సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

**డెమాస్కస్(జనంసాక్షి):**సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అసద్ విమానాన్ని రెబల్స్ కూల్చివేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. హయాత్ తహరీర్ అల్-షామ్ (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని

మిగతా 4లో..

# కలిసొచ్చిన ఇరాన్ తిరుగుబాటు

### పనిలోపనిగా గోలన్ హైట్స్ 'బఫర్‌జోన్‌ను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్

**డెమాస్కస్/టెల్అవీవ్(జనంసాక్షి):**

ప్రధాని నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. గోలన్ హైట్స్‌లోని బఫర్ జోన్‌ను తమ బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. తిరుగుబాటుదారుల విజృంభణతో సిరియాలో పరిస్థితులు వేగంగా మారిపోయాయి. ఒక్కో నగరాన్ని ఆక్రమిస్తూ.. చివరకు దమాస్కస్‌పై పట్టుసాధించడంతో ఆ దేశం

మిగతా 4లో..

# మానవత్వాన్ని చాటుకున్న తోటి విద్యార్థులు

- ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా టేక్రియాల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత నెల 20 న రోడ్ ప్రమాదంలో మరణించాడు. కాగా మేడదుల రాజ గతంలో తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నాడు. అతడు మరణించిన విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబానికి మేడదుల రాజు తో విద్యనభ్యసించిన బ్రాహ్మణపల్లి, టేక్రియాల్ గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆదివారం మేడ్డుల రాజు కుటుంబానికి సహృదయం తో 40 వేయిల రూపాయలు వారి కుటుంబానికి అందచేయడం జరిగింది.ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులు మిత్రులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



ముత్తారం డిసెంబర్ 08(జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది పార్టీ లో పని చేస్తున్న ప్రతి కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన మచ్చ అజయ్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా,గతంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ నుంచి రూ. 2 లక్ష ల బీమా మంజూరైంది. ఆదివారం రోజున రూ. 2లక్షల విలువగల చెక్కును అజయ్ తండ్రి మచ్చ లక్ష్మన్ కు అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలతోపాటు వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న అజయ్ మృతిచెందగా వారి కుటుంబానికి మంజూరైన బీమా సొమ్మును పార్టీ తరఫున అందజేశామని తెలిపారు. ఆపద సమయంలో కార్యకర్తలకు భరోసా ఇచ్చి తమ వంతుగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి మాజీ యంపిపి లు అత్తే చంద్రమౌళి జక్కుల ముత్తయ్య మాజీ సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజిరేడ్డి మాజీ వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు సర్పంచ్ ల పోరం మాజీ అద్యక్షుడు నూనే కుమార్ మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం మార్కేట్ కమిటి మాజి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య పార్టీ మండల ఉపాద్యక్షుడు బియ్యని రాజు, రామగాళ్ల మధుకర్ లతో నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# కోటగుళ్లకు ప్రత్యేక స్థానం

## సాస్కి స్కీమ్‌తో కోట గుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధి

- రామప్ప, కోట గుళ్ళు , గణపసముద్రం, ఇంచర్ల అభివృద్ధి కి రూ.73,74 కోట్ల నిధుల కేటాయింపు
- నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల
- అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసిన కేంద్ర పర్యాటక శాఖ
- టూరిజం హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం



గణపురం, డిసెంబర్ 8 ( జనం సాక్షి): 800 ఏళ్లకు పైగా చరిత కలిగిన కాకతీయుల కళా వైభవానికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. కాకతీయుల వారసత్వ సంపదైన కోటగుళ్లకు కొత్త రూపు సంతరించుకొనుంది. కాకతీయులు నిర్మించిన రామప్ప ఖ్యాతి ఖండాంతరాలు దాటి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించగా ఇప్పుడు రామప్ప సరసన కోటగుళ్ళ కు ప్రత్యేక స్థానం దక్కింది. రామప్ప దేవాలయ అభివృద్ధి తో పాటు శిథిలమవుతున్న కోటగుళ్ల అభివృద్ధి కి సాస్కి స్కీమ్ ద్వారా చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ళకు త్వరలో మహార్ధశ పట్టనుంది. రామప్ప కోటగుళ్లతోపాటు గణప సముద్రం, సరస్సు, రామప్ప సమీపంలో ఉన్న ఇంచర్ల గ్రామాన్ని కూడా సాస్కి పథకం లో చేర్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. కాకతీయుల కట్టడాలకు రోజురోజుకు పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఆలయాలభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్యాతిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్) 2022లో చేర్చింది. సాస్కీ స్కీం ద్వారా మరింత అభివృద్ధి చేయనున్నారు.

### రామప్ప సరసన కోటగుళ్ళకు స్థానం

రామప్ప, కోటగుళ్లు రెండు ఆలయాలను కాకతీయులు నిర్మించినప్పటికీ రామప్ప కు మాత్రం ప్రపంచ పఠంలో స్థానం దక్కింది శిథిలావస్థకు చేరిన కోటగుళ్ళు నిరాధారణకు గురికాగా 18 సంవత్సరాల క్రితం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారంతో ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను నిర్మించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి వేడుకలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి. కళ్యాణాన్ని సందర్శించేందుకు పర్యటకులు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రామప్ప కు కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటగుళ్ల అభివృద్ధికి నడుం బిగించింది. కోట గుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఇదే మొదటిసారి. గతంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించి కొంత పనులు మాత్రమే పూర్తి చేసింది.

### టూరిజం హబ్ లో స్థానం దక్కించుకున్న కోటగుళ్ళు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక మరుగునపడి శిథిలావస్థకు చేరుకున్న కోట గుళ్ళు ఆలయం నేడు కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకం లో రామప్ప తో పాటు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రూ. 73,74 కోట్లు కేటాయించింది. దీంతో కేంద్ర పర్యాటక శాఖ నూతనంగా తయారు చేసే టూరిజం హబ్ లో కోట గుళ్ళ కు స్థానం దక్కింది.

### చేయనున్న పనులు ఇవే..

స్కల్ప్చర్ గార్డెన్, కొత్త రకమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, పార్కింగ్ ప్రాంతం, సీలింగ్ మండపం, సీటింగ్ బెంచీలు, తాగునీరు, డస్ట్ బిన్‌లు, సంకేతాలు, ఆన్-సైట్ ల్యాండ్‌స్కేపింగ్. ఆన్‌సైట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్. తదితర పనులు చేయనున్నారు.

### గణపసముద్రం సరస్సు కట్ట సుందరీకరణ

గణపసముద్రం సరస్సులో సెక్యూరిటీ, ఎంట్రన్స్ గేట్, పార్కింగ్ ప్రాంతం. అడ్మిన్, రెస్టారెంట్, వాష్‌రూమ్‌లు, లేక్ వ్యూ వాక్‌వే. పిల్లల ఆట స్థలం, లేక్ వ్యూ కాటేజీలు. 6ఎమ్ వెడల్పు గల సిసి రోడ్, నిర్మాణం మెడ్ ల్యాండ్‌స్కేపింగ్‌తో పాదచారుల మార్గం, లేక్ వ్యూ పాయింట్, ఫ్లోటింగ్ జెట్టీ ,బోటింగ్ పాయింట్. ఏర్పాటు చేయనున్నారు.





# మద్నూర్ ఏఎంసీ ప్రమాణ స్వీకారం






- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

బిచ్కుంద, డిసెంబర్ 8 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలకేంద్రంలో మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం నాడు మార్కెట్ నూతన కమిటీతో జిల్లా మార్కెటింగ్ సెక్రటరీ రమ్య ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ గా పరమేష్ పటేల్ తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఆబ్కారీ, టూరిజం మరియు ఆర్కియాలజీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు కట్టబెట్టిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పదవితో అందరి సహకారంతో రైతులకు తప్పకుండా న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, సాయి పటేల్, ఇమ్రాన్ ఖాన్, విఠల్ రెడ్డి, సుధీర్ చోప్రా, నాగ్నాథ్ రెడ్డి, ఆలే మల్లికార్జున్, రాంరెడ్డి, హన్మంత్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ప్రభుత్వంలో సొంత పార్టీ నేతలు అరెస్ట్

- మదిలో అసహనం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




జుక్కల్, డిసెంబర్ 8 (జనంసాక్షి) : సొంత ప్రభుత్వంలో సొంత పార్టీ నేతలు అరెస్ట్ చేసిన ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అరెస్టు కావడంతో సొంత పార్టీ క్యాడర్ అందరి ముందు కాకున్నా తమ అనుకునే వారి ముందు అసహనం వ్యక్తం చేస్తుంది. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని పలువురు నాయకులను శనివారం నాడు పర్యాటకశాఖ మంత్రి మంత్రి మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పంపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అసమ్మతి నాయకులు మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ నాయకులకి, కార్యకర్తలకి ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేస్తూ అరుదైన వార్షిక బహుమతి అందించారని ఎద్దేవా చేశారు. ఇది పూర్తి అప్రజాస్వామికమని కేవలం భారాస పార్టీని ఎలాగైనా ఓడించి జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా నిలబెట్టాలి అని పార్టీ గెలవాలి ఇక్కడ అభివృద్ధి జరగాలి అనే లక్ష్యంతో అనేక ఇబ్బందులకు గురై నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలి ప్రజలు సంతోషంగా ఉండాలి అన్న తపనతో అనామకుడిగా జుక్కల్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుని నమ్మి నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకి స్వయంగా భరోసా ఇస్తూ పరిచయం చేసి అనేక ఒత్తిళ్లు అవమానాలు, బెదిరింపులకి గురై ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన గెలుపు కొరకు నిద్రాహారాలు మాని మొదటి నుండి కష్టపడ్డ నాయకులను, కార్యకర్తలని అరెస్టు చేయించడం బాధాకరమని తెలియజేశారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు సామాన్య ప్రజలు కూడా ఆశ్చర్యపోయేలా కొత్త శకాన్ని ప్రారంభించారని వాపోయారు. అరెస్ట్ చేయబడ్డ వారిలో మాజీ జెడ్పిటిసి జయప్రదీప్, మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, మండల అధ్యక్షుడు సంజీవ్ పటేల్, ఎక్స్ ఎంపీపీ లక్ష్మణ్ పటేల్, మాజీ ఎంపిటిసి సురేష్, మాజీ సర్పంచ్ వినోద్, మాజీసర్పంచ్ విట్టల్ రావు పటేల్, మాజీ ఏఎంసి చైర్మన్ సంగమేశ్వర్ వారితో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు. బీజేపీ నాయకులను కార్యకర్తలను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పంపించారు. కాగా కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో పర్యటనలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పారామిలిటరీ సిబ్బంది, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఎన్‌సిఆర్‌టిఇ నేషనల్ కాన్ఫరెన్స్‌కు పారమిత ఉపాధ్యాయుడు ఎంపిక

- అభినందించిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు



కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) : 13వ జాతీయ సదస్సులో ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అప్రోచ్‌పై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించడానికి స్థానిక కరీంనగర్ పట్టణంలోని పారమిత విద్యాసంస్థల సీనియర్ ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ హెడ్ లలిత్ మోహన్ సాహును ఎన్.సి.ఆర్.టి.ఇ కి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ ఎస్‌వి రమణ తెలిపారు. గణిత విద్యపై ఎన్‌సిఆర్‌టిఇ న్యూఢిల్లీలో 2025 జనవరి 2, 4, మధ్య నిర్వహించబడుతుందని, జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ జాతీయ సదస్సును సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో విద్యా శాఖ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యన్.సి.ఆర్.టి.ఇ) నిర్వహించడం జరిగిందన్నారు. ప్రముఖ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి. ఎన్.ఇ.పి. 2020, పాఠశాల పిల్లల కోసం జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్ 2023 ఆధారంగా వినూత్న బోధనా పద్ధతులు, మూల్యాంకన పద్ధతులు, బోధన, నేర్చుకునే గణితానికి అత్యాధునిక విధానాలను అన్వేషించడం సదస్సు ప్రధాన లక్ష్యం జాతీయ సదస్సులో ప్రదర్శన కోసం మిస్టర్. సాహు తయారు చేసిన పరిశోధనా పత్రం కారకాల అధ్యయనం కింద ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్‌ఆధారిత అభ్యాస విధానం ద్వారా ఫైలోటాక్సీ, ఫైబొనాక్సీ సీక్వెన్స్‌తో దాని సహసంబంధాన్ని ప్రభావితం చేస్తుందని థీమ్ గణిత విద్యలో ఇంటర్ డిసిప్లినరీ విధానాలు, జాతీయ విద్యా విధానాన్ని సమలేఖనం చేస్తూ, పాఠశాల పాఠ్యాంశాల్లో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా సైన్స్ , గణిత అభ్యాసాన్ని ఎందుకు, ఎలా ఏకీకృతం చేయాలనే దానిపై ప్రధాన పరిశోధనా అధ్యయనం దృష్టి సారించిందని, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, స్కూల్‌తో సహా వివిధ సైన్స్ , మ్యాథమెటిక్స్ అంశాలపై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్.సి.ఆర్.టి.ఇ) నిర్వహించిన స్టేట్ సైన్స్ , మ్యాథమెటిక్స్ సెమినార్‌లో సాహు ఇప్పటికే అనేక పేపర్‌లను సమర్పించారు. ఇన్నోవేషన్ హబ్. సైన్స్, వేద గణితం, సంగీతాన్ని బోధించడంలో 25 సంవత్సరాలకు పైగా వృత్తిపరమైన అనుభవం ఉన్న శిక్షణ పొందిన బిపిఎల్ రిసోర్స్ పర్సన్ మిస్టర్. సాహు, ఒక దశాబ్దం పాటు పాఠశాలల పరమిత సమూహంలో ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసాన్ని అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 30,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు జాతీయ సదస్సు కి ఎంపికైన ఉపాధ్యాయున్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# నెరవేరబోతున్న గాంధారి మండల ప్రజల కల

- కాంగ్రెస్ పాలన ప్రజల పాలన
- ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



గాంధారి డిసెంబర్ 8 (జనం సాక్షి) : ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చుకుంటున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గాంధారి మండల కేంద్రంలోని సంఘం రేవు బ్రిడ్జి నిర్మాణం పనుల్లో భాగంగా ఆదివారం ఇంజనీర్లు సర్వేను ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న గాంధారి మండల ప్రజలు నేడు సర్వే చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు ప్రజలు ఉన్నారు.

# పుష్ప-2 తొక్కిసలాట కేసులో ముగ్గురు అరెస్ట్



హైదరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) : పుష్ప-2 తొక్కిసలాట కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్ట్ చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్ట్ చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు చిక్కడపల్లి పోలీసులు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈ నెల 4వ తేదీ రాత్రి పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. బాలుడు తీవ్రంగా గాయపడి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఇవాళ ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చిక్కడపల్లి పోలీసులు వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
09 డిసెంబర్ 2024

# "రాంగ్‌రూట్"లో రైట్..రైట్



- చెక్‌పోస్టులో వసూల్ రాజాలు..!
- అక్రమ రవాణను నిలవరించడంలో విఫలం
- అక్రమాలకు అడ్డగా మారిన జహీరాబాద్ చెక్‌పోస్టు
- అనుమతులు లేకున్న ఎంట్రీ
- నిద్రవస్థలో వాణిజ్య పన్నుల శాఖ

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

జిల్లా సరిహద్దులో ఉన్న వాణిజ్య పన్నుల శాఖ చెకోపోస్టు నిద్రపోతోంది. మామూళ్లపై శ్రద్ధ చూపుతున్న ఆ శాఖ అధికారులు అక్రమ రవాణాను నిలువరించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందువల్లే అక్రమార్కులు ఎటువంటి వే బిల్లులు లేకుండానే లక్షల రూపాయల సరుకులను యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా సర్కార్ ఖజానాకు చేరాల్సిన సొమ్ములు పక్కదారి పడుతన్నయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అది హైదరాబాద్, ముంబాయి జాతీయ రహదారి. రేయింబవళ్లు గంటకు వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగించే ప్రధాన జాతీయ రహదారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ: కోట్ల మేరా ఆదాయం సమకూర్చే రహదారి. ఈ ప్రధాన సరిహద్దు రహదారిపై ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీఏ చెక్ పోస్ట్ అవినీతి, అక్రమాలు, వసూళ్లకు కేరాఫ్‌గా మారింది. మత్తు నిద్రలో ఉన్న జిల్లా ఉన్నతాధికారులతో.. తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్, చిరాక్ పల్లి ఆర్టీఏ చెక్ పోస్ట్ బహిరంగంగా రేయింబవళ్లు ఎదేచ్ఛగా వసూళ్ల పర్వం కొనసాగుతోంది.

**అక్రమాలకు అడ్డగా చెక్‌పోస్టు**

జహీరాబాద్ చెకోపోస్టు అక్రమాలకు అడ్డాగా మారింది. ఏళ్ల తరబడి ఇక్కడ సాగుతున్న వసూళ్ల దందాను అడ్డుకునే అధికారులే కనిపించడం లేదు. సరైన పత్రాలు లేని వాటిని, ఓవర్లోడ్‌తో ఉన్న వాహనాలకు జరిమానా విధించాల్సిన అధికారులు అందుకు భిన్నంగా ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకుని దందా కొనసాగిస్తున్నాట్లు సమాచారం.

**అనుమతులు లేకున్న... రైట్..రైట్**

అనుమతులు లేని సరకులు, అధిక లోడ్‌తో వెళ్తున్న తీరును అడ్డుకోవడానికి ప్రభుత్వం చెకోపోస్టులు ఏర్పాటు చేసింది. వాహన చోదకుల లైసెన్సు, ఆర్సీ, కాలుష్య నియంత్రణ పత్రాలు, నేషనల్ పర్మిట్, రోడ్ టాక్స్, జీఎస్టీ చెల్లింపు పత్రాలను పరిశీలించి ఆమోద ముద్ర వేయాలి. ఇందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. వివిధ కంపెనీలకు చెందిన వాహన యజమానులు ఇతర రాష్ట్రాలకు అనేక సరకులు తీసుకెళ్తారు. కొందరు సొంత వాహనాలు కలిగిన చోదకులు నిబంధనల మేరకే సరకు తరలిస్తారు. ఈ తరుణంలో సుదూరం నుంచి వచ్చే వ్యక్తులకు ఆర్టీఏ చెక్పోస్టు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు.



**ఆడింది ఆటా పాడింది పాట**

జహీరాబాద్ పట్టణ శివారులో అధికారులు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ చెకో పోస్టును ఏర్పాటు చేశారు. అయితే నిఘా తీవ్రం చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో అక్రమార్కులు ఆడింది ఆటా పాడింది పాటగా మారింది. చెకోపోస్టుపై సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్న తాధికారుల అజమాయిషీ కొరవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది.

**అధికారులు, సిబ్బంది చేతివాటం**

ఆర్టీఏ అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చెక్పోస్టుల్లో పనిచేస్తున్న వారి వసూళ్లకు అడ్డుఅదుపు లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఓవర్లోడ్తో వెళ్తున్న ఒక్కో లారీ నుంచి వెయ్యి నుంచి రెండు వేల రూపాయల దాకా వసూలు చేస్తున్నారని డ్రైవర్లు చెబుతున్నారు. అంతేకాకుండా ఇప్పుడు కొత్తగా ఎంట్రీ పేరుతో కూడా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దీని పేరుతో ఒక్కో బండి నుంచి రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారన్నారు. అది కూడా ఒక నియోజకవర్గం దాటగానే మరో నియోజకవర్గంలో మరో ఆఫీసర్ మళ్లీ డబ్బులు అడుగుతున్నారని వాపోతున్నారు. ఒక్కో ఆఫీసర్ తన పరిధిలో భారీగా వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

**కనీసం రూ.300 ముట్టజెప్పాల్సిందే..**

జిల్లాలోని జహీరాబాద్ సరిహద్దు ప్రాంతంలో చెకోపోస్టు ఏర్పాటు జరిగి. చెకోపోస్టులో ప్రతీ వాహనానికి రూ.300 ఇవ్వాల్సిందే. నిత్యం ఈ మార్గంలో రూ.1000-1500 వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సగటున రూ.300 లెక్కకట్టినా నిత్యం రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నా రని ఆరోపణలు ఉన్నాయి.

## రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలలో యువత ఎదగాలి

**తూప్రాన్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



క్రీడలలో యువత రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఏబీఎన్ కాలనీలో 12వ వార్డులు నూతన వాలీబాల్ కోర్టును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. యువత క్రీడలలో పాల్గొనాలని క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యం మానసిక ఉల్లాసం దేహదారుఢ్యం వస్తుందని క్రీడలలో రాణిస్తే జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదుటి అవకాశం ఉంటుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులు క్రీడ ప్రాంగణాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, జమాల్పూర్ నర్సోజి, ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్, కాంగ్రెస్ నాయకులు విశ్వరాజ్, నాగరాజు గౌడ్, చిట్టిమిల్ల అనిల్,, వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ బీజేపీ నేతపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే

**హయత్‌నగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై గుజరాత్ బీజేపీ అధ్యక్షులు చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ అనుచిత వాక్యాలు చేసినందుకు నీరసనగా తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు రాచకొండ కమిషనర్ పరిధిలో ని పోలీస్ స్టేషన్లో పిర్యాదులు చేశారు. భువన గిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏంఎల్ఎ మల్ రెడ్డి రంగారెడ్డి హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతో స్టేషన్ ఇంచార్జి నాగరాజు గౌడ్ బీజేపీ అధ్యక్షుడుపై ఎఫ్ ఐ అర్ నమోదు చేశారు. ఈ,కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
మహాత్మగాంధీ ఆశయాలను కొనసాగించాలి

## గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోహిత్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



మహాత్మ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో ఇదే గ్రామానికి చెందిన మజార్ హుస్సేన్ జ్ఞాపకార్థం కొరకు ఆయన కుమారుడు దాత, మహమ్మద్ అక్బర్ సహకారంతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం పోరాడిన గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, తీగుల గుడ్డు, కమ్మరి ప్రభాకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏడుపాయల వెల్లేదారిలో గెస్ట్‌హౌస్‌పై పోలీసుల దాడులు

- 11 మంది పేకాట రాయుల అరెస్టు
- ఎనిమిది సెల్ ఫోన్లు, క్యాసినో క్యాన్స్, నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మెదక్ డీఎస్పీ





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

జిల్లాలోని కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి చౌరస్తా నుంచి ఏడుపాయల వెళ్ళే దారిలో ఉన్న వనదుర్గా మాత గెస్ట్ హౌస్ లో అర్ధరాత్రి దాడులు చేసి 11 మంది పేకాటరాయిళలను అరెస్టు చేసినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఆయన ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. నమ్మదగిన సమాచారంతో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి 49100 నగదు, 12 లక్షల విలువ గల కాయిన్స్, పది సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని 11 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. గెస్ట్ హౌస్ నిర్వాకుడు సాయ గౌడ్, పేకాట నిర్వాహకుడు సంతోష్ సింగ్, వెంకట్ రెడ్డి పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. చాలామంది ఆస్తులు తాకట్టుపెట్టి పేకాట మోజులో పడి ఆస్తులు పోగొట్టుకుంటున్నారని, ఎవరైనా పేకాట ఆడినట్లు సమాచారం ఉంటే క్రమకు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## పదేళ్లలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు

- యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్

**కల్వకుర్తి, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

పదేళ్లలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, ఆచారి మోదీకా గ్యారంటీ ఏమైందో ప్రజలకి చెప్పాలని, గడిచిన 10 ఏళ్ళ కేంద్ర బిజెపి ప్రభుత్వ హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పండి అని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కల్వకుర్తిలో బిజెపి నాయకులు కేంద్రంలోని తమ ప్రభుత్వం గత పదేళ్లుగా ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చనందుకు బైక్ ర్యాలీ చేశారా అని ప్రశ్నించారు. ఏం మొహం పెట్టుకొని బిజెపి నాయకులు ర్యాలీలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఎదుటి వారిపై వేలెత్తి చూపేముందు ముందు తమవీపు చూసుకోవాలన్నారు. 2014 నుంచి నేటి వరకు కేంద్ర బిజెపి సర్కార్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు. మోదీకా గ్యారెంటీలకి పంగనామం పెట్టినందుకా, నల్లధనం తెస్తా అని ప్రజల చెవులలో పువ్వు పెట్టినందుకా, బడ్జెట్‌లో తెలంగాణకి గుండు సున్నా ఇచ్చినందుకా అని బిజెపిని ఎద్దేవా చేశారు. బిజెపి ర్యాలీలో బిజెపి నాయకులు ఆచారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏ పని పాట లేకుండా ఆడవారు ఎర్ర బస్సులో ఎక్కి పట్నం తిరుగుతున్నారని మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని తక్షణమే మహిళ లోకానికి ఆచారి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,ప్రధాన కార్యదర్శి పురుషోత్తం,యువజన కాంగ్రెస్ వెల్దండ మండల ఉపాధ్యక్షులు మహేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్ ,శ్రీహరి, కడ్తాల్ మండల్ ఉపాధ్యక్షులు సాయి, నాయకులు కురుమూర్తి, మల్లేష్ గౌడ్, శివ, ధర్మ, రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోంది

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

అభివృద్ధిలో తెలంగాణ దూసుకపోతుందని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మేడ్చల్ శామీర్పేట్, జవహర్ నగర్ ప్రాంతాలకు చెందిన 177 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తుందని, ఈ సంవత్సర కాలంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు నర్సింహులు యాదవ్, మేడ్చల్ మున్సిపల్ చైర్పర్సన్ మరి దీపిక నరసింహారెడ్డి, మేడ్చల్ తహసిల్దార్ శైలజ, మున్సిపల్ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉర్కొండ, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



ఊర్కొండ మండలంలోని జకినాలపల్లిలో తుర్కచెరువుపై 5 కోట్ల 74 లక్షలతో నిర్మిస్తున్న ఆయకట్ట నిర్మాణానికి 12 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆదివారం రోజు ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు 54.3 లక్షలు,



రాచాలపల్లిలో రోడ్డు పనులకు 2 కోట్లు, గుండ్లగుంటపల్లిలో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు, ఇప్పపాడ్ లో సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు.

**నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి పూజ చేసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటైన మండలంలో ప్రజల అవసరాల దృశ్య ఉచిత అంబులెన్స్ ను మండల ప్రజలు వినియోగించుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పర్వత్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వనజ బాలస్వామి, శ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి బంగారమ్మ శంకర్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చుంచనకోటలో చిన్నారిపై వీధి కుక్కల దాడి

**చేర్యాల, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో శ్రీపతి కామలేష్ కుమారుడు ఆదివారం ఆడుకుంటున్న సమయంలో ఇక్కడికి వవీధి కుక్కలు గుంపుగా చేరుకొని చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచగా గమనించిన స్థానికులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీధి కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడి తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

- పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్




**ఎల్బీనగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ అన్నారు .హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీ చెందిన రిజ్వాన్ ఖాన్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితుల కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఆదివారం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా శ్రీను తదితరులు ఉన్నారు.

## నేలను పాడు చేస్తే పంటలు ఎలా పండుతాయి..

- జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్



**ఎల్బీనగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

వ్యవసాయం పేరుతో హానికారక కృత్రిమ ఎరువులు, విష రసాయనాలు చొప్పించడం వలన నేల సారం కోల్పోయి కొన్నాళ్ళకు చౌడు భూములుగా తయారవుతాయని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు "వరల్డ్ సాయిల్ డే " సందర్భంగా జిహెచ్ఎంసి స్వచ్ఛభారత్ మిషన్ పిలుపు మేరకు జాగృతి అభ్యుదయ సంఘం మరొక ముందడుగు వేసింది. 'నేటి బాలలే రేపటి పౌరులు' అన్న పెద్దల మాటలను నమ్ముతూ విద్యార్థి దశ నుండే పిల్లల్లో "నేల" ప్రాముఖ్యత/అవసరం గురించి, నేలతల్లి కాలుష్యం వల్ల తలెత్తే దుష్పరిణామాలు, పరిష్కార మార్గాల గురించి విద్యార్థులకు చెప్పి వారిని చైతన్య పరచారలనే సదాశయంతో పోచంపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆహ్వానం మేరకు వారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశమునకు భావన శ్రీనివాస్ హాజరైనారు.

# ఏకతాటిపై వస్తేనే హక్కులను సాధించుకుంటాం



**సగర సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు పడకంటి వివేకానంద**

కల్వకుర్తి, డిసెంబర్ 08 (జనంసాక్షి)

సగరులందరూ ఏకతాటిపై వస్తేనే మన హక్కులను సాధించుకుంటామని సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాక సభ్యులు పడకంటి వివేకానంద తెలిపారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సగర సంఘం భవనంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర జిల్లా మండల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగరులను బిసి, డి, నుండి బిసి, ఏ కు మార్చే వరకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సగరులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని ఇకనుండి అయినా కలిసి రావాలన్నారు. రాజకీయాల్లో సగరులను గుర్తించడం లేదని చట్టసభల్లో మన గోడును వినిపించే నాదుడే లేదని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు కోసమే మనల్ని ఉపయోగించుకుంటున్నారన్నారు అని ఇప్పటి నుండైనా అన్ని రంగాల్లో ముందుండేందుకు పోరాటం చేయాలని పోరాటంతోనే సగరులకు గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పడకంటి రాజు, జిల్లా నాయకులు వావిలాల భీమయ్య, మండల అధ్యక్షులు వావిలాల సురేష్, టౌన్ అధ్యక్షులు రొట్టె రాజు, యువజన అధ్యక్షులు బూర్గుల భరత్, అంతయ్య, జంగయ్య, యాదయ్య, కృష్ణయ్య, యాదగిరి, నరేష్, శ్రీకాంత్, అర్జున్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం







**రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**డిసెంబర్ 21న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వనపర్తిలో 200 కోట్ల యం.ఎస్.యంఈ రుణాలు : ఎంపీ మల్లు రవి**

**వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు**

వనపర్తి బ్యూరో డిసెంబర్ 08 (జనంసాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తెలంగాణ లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామని,ప్రగతి భవన్ కు అడ్డు గా ఉన్నా ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రి ని కలిసే అవకాశం కల్పించామని,రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆదివారం ఉదయం నుండి నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు .పెద్దమందడి మండల కేంద్రం నుండి జాతీయ రహదారి 44 కు వెళ్ళే మోజర్ల వద్ద 3/0-2 కి.మీ వద్ద రూ. 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వనపర్తి పట్టణానికి తాగునీరు అందించేందుకు రూ. 1.76 కోట్ల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. పట్టణంలోని 5, 18, 19, 20, 21 వ వార్డుల్లో రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ నున్న సి.సి. రోడ్ల నిర్మాణానికి ఇందిరా కాలనిలో శంకుస్థాపన చేశారు.బుడగ జంగాల కాలనీలో రూ . 70 కోట్ల అంచనా వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద వనపర్తి పట్టణానికి నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన రూ. 4 కోట్లతో నూతనంగా మహిళా ఉద్యోగుల వసతి గృహ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. మెడికల్ కాలేజ్ ప్రక్కన రూపాయలు 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు. రూ. 1.10 కోట్ల వ్యయంతో పట్టణంలోని గ్రంథాలయం పై అంతస్తు భవన నిర్మాణము మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ కార్యాల యంలో మీడియాతో మాట్లా డుతూ తెలంగా అమర వీరు లు, ప్రజలు ఏ లక్ష్యం కొరకు అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యము గత పది సంవత్సరాల్లో నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దర్శన భాగ్యం ఎవరికి కలిగేది కాదని తెలిపారు.ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రగతి భవన్ కు ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ ఈరోజు వనపర్తి జిల్లాలో 136 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 21న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో దాదాపు 200 కోట్ల యం.ఎస్.యం.ఈ. రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు మెగా రుణమేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం ఇచ్చేందుకు యునైటెడ్ ఇండియా వారు ఒప్పందం చేసుకున్నారని తెలియజేశారు. స్థానిక శాసనస భ్యులు తుడి మెఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ను ఏ శాసనసభ సభ్యులు చేయని విధంగా అభివృద్ధి చేస్తానని,ఒక్కరోజే దాదాపు 136 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో అభివృద్ధి చేసిన పనులకు ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పి మహేష్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ వనపర్తి నంద్యాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పి కృష్ణ, ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు.

# న్యాల్‌కల్‌లో భారీ వర్షం

## అవస్థల పాలవుతున్న పత్తి రైతులు

న్యాల్‌కల్, డిసెంబర్ 08 (జనంసాక్షి) :



మండల కేంద్రమైన న్యాల్ కల్ తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి మోస్తారు భారీ వర్షం కురిసింది. దాదాపుగా వర్షం పడుతుంది. కురిసిన వర్షంతో ప్రధానంగా పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఏడాది ఖరీఫ్ లో కురిసిన భారీ వర్షాలతో

ప్రధానంగా పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన వర్షాలతో దిగుబడి భారీగా తగ్గింది. మరోవైపు పంటకు సాగు ఖర్చులు అధికంగా పెరిగాయి. ఎకరాకు 4/8 క్వింటాల మేరా దిగుబడి రావడంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. అసలే కూలీల కొరతతో సతమతమవుతుంటే తాజాగా కురుస్తున్న మోస్తారు అడపాదడపా వర్షంతో పత్తి రైతులు పరేషాన్ అవుతున్నారు. శుక్రవారం, శనివారం రాత్రి, ఆదివారం సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన మోస్తారు భారీ వర్షంతో చేతికి వచ్చిన పత్తి పంటకు తీవ్ర నష్టం కలిగిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా మండలంలోని మామిడిగి, న్యాల్ కల్, చాల్కి, ఇబ్రహీంపూర్, రాఘవపూర్, కాకి జనవాడ, గంగ్వార్, తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. కురుస్తున్న వర్షాలతో కర్ణాటక, ఆంధ్ర, తదితర ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలు పత్తి పంటను పంట పొలంలో నుంచి తొలగించలేని పరిస్థితి ఏర్పడింది. కురిసిన వర్షంతో పలు రోడ్లపై నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

# మక్తల్ జాతరకు సీఎంకు ఆహ్వానం

**రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మంత్రి కొండా సురేఖ, తిరుపతి రెడ్డి, సినీ హీరో సిద్దు జొన్నలగడ్డకు సైతం ఆహ్వానం**



మక్తల్, డిసెంబర్ 08 (జనంసాక్షి)

మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఆదివారం సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని అర్చకులు, అధికారులతో కలిసి శాలువా కప్పి సత్కరించి, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించి హాజరు కావాలని కోరారు. సీఎంతో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సైతం ఆమె నివాసంలో కలుసుకొని సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు. ఇటు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని సైతం కలిసి ఆహ్వాన పత్రిక అందించగా.. సినీ హీరో, డిజే టిల్లు ఫెమ్ సిద్దు జొన్నలగడ్డకు సైతం జాతర ఆహ్వాన పత్రిక అందించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఈ నెల 13వ తేదీ నుంచి 19 వరకు మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని... 19న రథోత్సవం జరగనుందని, జాతర పురస్కరించుకొని సీఎం, మంత్రి , ఇతర నేతలకు ఆహ్వాన పత్రిక అందించి.. హాజరు కావాలని కోరామని తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, రవి కుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్ , అశోక్ గౌడ్ ,ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి, ఆనంద్ తీర్థాచారి, ఈవో శ్యాంసుందర్ ఆచారి, సత్యనారాయణ, శుభోదయ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మీ

## ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

బోడుప్పల్-జనంసాక్షి:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల పెండ్లికి అందించే కళ్యాణ లక్ష్మీ పథకం పేదింటి పెండ్లికి ఎంతో సహాయం గా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. .ఆదివారం నాడు ఘట్కేసర్ మున్సిపాలిటీ నారాయణ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ఘట్కేసర్,ఉమ్మడి కీసర మండలాల పరిధిలో లబ్ధి దారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను టిపిసిసి ఉపాధ్యక్షు డు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిల తో కలిసి లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్,నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్,దమ్మైగూడ మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షులు,ఉమ్మడి ఘట్కేసర్ మండల్, కీసర మండల్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రూ.20లక్షల గ్రాట్యూటి అంశం తేల్చని కేంద్ర ప్రభుత్వం ..

**నిరాశలో కార్మిక వర్గం..**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నరసింహా రావు..**

గోదావరిఖని, జనం సాక్షి:

01.07.2016 నుండి 10వ వేతన ఒప్పందం మొదలవ్వగా కార్మికులకు ఆలస్యంగా 10.10.2017న 10వేతన ఒప్పందం అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. ఆసమయానికి కేంద్ర ప్రభుత్వం గ్రాట్యూటిని 20 లక్షల పెంచుతూ చట్టం చేయకపోవడం మూలంగా భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం పెంచిన విధంగా గ్రాట్యూటీ చెల్లించాలని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. కానీ అధికారులకు 01.01.2017 నుండి వారి పది సంవత్సరాల వేతన ఒప్పందం మొదలు కాగా అధికారులకు వారి వేతన ఒప్పంద సమయం నుండి చెల్లించడం జరిగింది. చట్టం గేజిట్ నుండి 29.02.2018 నుండి 20 లక్షల గ్రాట్యూటీ అమలు చేస్తున్నారు. కానీ ఆలోపు దిగిపోయిన కార్మికులపై కార్మిక సంఘాల ఒత్తిడి మేరకు యాజమాన్యం దాన్ని అపెక్స్ కమిటీకి రిఫరల్ చేయడం జరిగింది. ఆతర్వాత యాజమాన్యం కోల్ ఇండియా, సింగరేణి పది లక్షలకు మంది పైగా రావాల్సిన కార్మికుల వివరాలను సర్క్యులర్ ద్వారా ఇచ్చి వివరాలను సేకరించడం జరిగింది. దీనిని కార్మిక సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి మేరకు స్టాండ్డైజేషన్ కమిటకి ఆమోదం తరువాత వారి సిపారసు మేరకు అపెక్స్ కమిటీకి రిఫర్ చేశారు. కోవిడ్ నేపథ్యంలో అపెక్స్ కమిటీ వాయిదా పడుతూ వచ్చింది, కానీ ఎలాంటి పురోగతి కనబడలేదు. అపెక్స్ కమిటీ ఆమోదం తరువాత ఈ అంశాన్ని అమలు విషయం మై కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖకు పంపడం జరిగింది. ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం



తాత్సారం చేస్తూ ఎలాంటి నిర్ణయం ఇప్పటివరకు తీసుకోలేదు. 11వ వేతన వప్పందం సందర్భంగా యూనియన్లు దీనిపై బొగ్గు శాఖ మంత్రితో చర్చించగా ఎటు తేల్చ కుండా వఇదా వేశారు. కొందరు కార్మికులు కోలిండియాలో ఇంతకుముందే కోర్టులో కేసు వేయగా అక్కడి లేబర్ కమిషనర్ వడ్డితో సహా చెల్లించాలని సిపారస్ చేశారు. ఇదే అంశంపై సింగరేణిలోనూ ఒకరిద్దరు కోర్టులో వేయగా గ్రాట్యూటిని వడ్డీతో సహా చెల్లించాలని నిర్ణయాన్ని వెల్లడించడం జరిగింది. కానీ ఇప్పటివరకు అట్టి నిర్ణయాన్ని యాజమాన్యాలు అమలు చేయలేదు.

ఈ నేపథ్యంలో రియాజ్ లాంటి నాయకులు లేబర్ కోర్టులో మేము కేసు వేసి సాధించామని చెప్పుకోవడంతో కార్మికులు గందరగోళానికి గురవుతున్నారు. లేబర్ కోర్టులు ఇచ్చిన తీర్పులను కార్మికులందరికీ యాజమాన్యాలు అమలు చేయడం లేదని ఈఅంశం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ముడిపడి ఉన్నందున యాజమా న్యం సైతం నిర్ణయం తీసుకోక పెండింగ్ పెడుతున్నందున బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని త్వరగా తేల్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభ్యులు మంద నరసింహ రావు డిమాండ్ చేశారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి..



**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తాం...**

**సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి..**

జమ్మికుంట, డిసెంబర్ 8 (జనం సాక్షి)

పేద బడుగు బలహీన వర్గాల కు అండగా అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని సీపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతా 5 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారు.

రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ హాయంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని అన్నారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు.రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని,ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చాక దేశానికి అన్నం పెట్టే రైతులను చిత్రహింసలకు గురి చేస్తుందని ఢిల్లీలో లక్షలాదిమంది రైతులు ఆందోళన పోరాటాలు చేస్తుంటే ఉద్యమాలను అణిచివేస్తూ రైతుల మీద భాష్పవాయువు రబ్బర్ తూటాలు పేల్చుతూ రైతులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని రైతు వ్యతిరేక,కార్మిక వ్యతిరేక, మహిళా వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్,నాయకులు సమ్మయ్య పాల్గొన్నారు.

## మట్టి ఇటుకల తయారీ కేంద్రంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాచలం, డిసెంబర్ 8 (జనంసాక్షి):** గిరిజన గ్రామాల్లో దొరికే సహజ వనరులతో మట్టి, సున్నం, సిమెంటు కలిపి ఇటికల తయారీ కేంద్రాలను పెట్టుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక తక్కువ పెట్టుబడితో అందమైన నివాస గృహాలు కట్టుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి హాని కలిగించని, మన్నిక కలిగిన నిర్మాణాల కొరకు తయారు చేస్తున్న మట్టి ఇటుకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. మట్టితో తయారుచేసిన నివాస గృహాలు అంగన్వాడి సెంటర్లు, టాయిలెట్లు, వీటిని నిర్మాణానికి ఏమీ అంత ఖర్చు కాదని, సహజంగా ప్రతి గ్రామంలో చెరువులు, వాగులు, సెలయేర్లలో రాళ్లు, మన పంట పొలాల్లోనే కావలసినంత మట్టి దొరుకుతుందని, ఎవరికివారు స్వచ్ఛందంగా వారి వారి గ్రామాలలో మట్టి ఇటుకలు తయారు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ముందుకు వచ్చే గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించ నున్నట్లు ఆయన వెల్లడించారు. మట్టితో తయారుచేసిన ఇండ్ల వల్ల అన్ని కాలాలలో వాతావరణం అహ్లాదకరంగా ఉండి ఎటువంటి రుగ్మతలు దరిచేరకుండా మంచి ఆరోగ్యంగా జీవించవచ్చని, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా ప్రమాదం సంభవించిన ఇటువంటి గృహాలలో నివసించే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం అనేది జరగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



## తన గురువు ఎండి గాలిబ్ సార్ ని కలిసిన ఎమ్మెల్యే

**టేకులపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో భాగంగా టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ముత్యాలంపాడు గ్రామంలోని తన గురువు ఎండి గాలిబ్ సార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గురువుతో మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. రాజకీయంగా ఎంతో ఎదగాలని, ఇంకా ఎన్నో పదవులను చేపట్టాలని, ఇక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని ఎమ్మెల్యే కనకయ్యను ఆశీర్వదించారు.

ఆర్ సి పేటలో మాజీ సర్పంచ్ లైన తండ్రీ, కొడుకులు ఈసాల దేవయ్య, ఈసాల ఉపేందర్లను పరామర్శించారు. ఈసాల దేవయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం వారి స్వగృహంలో దశదిన కర్మలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కలిసి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత

● ఎమ్మెల్యే రాగమై స్పష్టం









**కల్లూరు డిసెంబర్ 08 (జనంసాక్షి):** డ్వాక్రా సంఘాల మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ పరంగా చిన్న పెద్ద పరిశ్రమలు స్థాపనకు శిక్షణ ఇచ్చి 35% సబ్సిడీతో రుణాలు అందించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే మట్టారాగమై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొర్లగూడెం, పేరువంచ, కల్లూరు పంచాయతీ పరిధిలోని, ఎన్ఎస్పి కాలనీ , ఖాన్ ఖాన్ పేట ప్రతాప్ అపార్ట్మెంట్స్, పుల్లయ్య బంజర్ రోడ్డు, వెల్లంకి ఎస్టేట్ కాలనీ, జిడిబి పల్లి తదితర గ్రామాల్లో సుమారు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన, సిసి రోడ్లు, పల్లె దవాఖానాలు, ఎస్సీ కమ్యూనిటీ హాళ్లు ప్రారంభోత్సవం,, సుమారు కోటి రూపాయలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపనలు వంటి కార్యక్రమాలు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , మండలంలోనికాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ శాఖల అధికారులు,అశేష ప్రజల ఆధారాభిమానాల నడుమ కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ప్రసంగించారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా పథకం డబ్బులు రైతుల ఖాతాల్లోకి జమ చేయబడుతుందని ఎమ్మెల్యే రాఘమై పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాప్రభాకర్ చౌదరి,ఎంపీడీఓ, దయగల చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో సీతారాం, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వి నవ్య కాంత్ .పంచాయతీ రాజ్ఇంచార్జ్, డి ఈ కడారి వెంకటేశ్వరరావు, కల్లూరు పంచాయతీ ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు, సి డి సి చైర్మన్ కస్తాల నరేంద్ర , నాయకులు పసుమర్తి చంద్రరావు, బొల్లం రామారావు,ఏనుగు సత్యం బాబు,లక్కినేని కృష్ణ , భాగం ప్రభాకర్ చౌదరి, , ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు షేక్ బాజీ భాయ్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మట్టా రామకృష్ణ, బొల్లం శంకర్.కీసర మోహన్ రెడ్డి, జోన బోయిన గోపాలరావు, లింగ పోగు కృష్ణ, గుగులోత్ ప్రసాద్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, మచ్చ వెంకటేశ్వరరావు, బైర్ల కాంతారావు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, ఎస్.కె.యూసుఫ్, పలువురు మహిళలు బొల్లం లక్ష్మి, మిద్దె సుజాత, బజ్జూరి కుమారి, పానుగంటి రమాదేవి, పానగల్ల ఉషారాణి, శీలం సుబ్బమ్మ, నానమ్మ, రేసు అలివేలు, మిద్దె లక్ష్మి, స్వాతి, బొల్లం పూజ, రేసు కళావతి,జోన బో యిన పుల్లమ్మ , ముస్లిం మైనార్టీ మహిళలు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆచార సంప్రదాయాల ఉట్టిపడేలా నిర్మాణాలు ఉండాలి..

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాచలం, డిసెంబర్ 8 (జనంసాక్షి):** గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం, ఆదివాసి వంటకాల నిర్వహణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని నిర్మిస్తున్న గడ్డి ఇండ్లను టూరిస్టులకు ఆదివాసి వంటకాలు మరియు గిరిజన కల్చర్కు సంబంధించిన వస్తువులు అందించే స్టాల్స్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ట్రైబల్ కల్చర్ ఉట్టిపడేలా అన్ని హంగులతో తయారు చేయాలని అన్నారు. అలాగే బొజ్జిగుప్ప నారాయణపేట గ్రామాలలో ప్రతి పాతకాలం ఇంటికి సంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా చిత్రాల గీయించాలన్నారు. అలాగే ఆదివాసి వంటకాలు రాగి జావ, జొన్న జావ ఆకుకూరల వంటకాలు టూరిస్టులు ఇష్టపడే విధంగా తయారు చేయాలని అన్నారు. సాయంత్రం బస చేసే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన వివిధ రకాల డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాట్లు చేయాలని, బొజ్జగొప్ప గ్రామానికి ప్రవేశించేముందు పూర్తి స్థాయిలో సోలార్ లైట్లు అమర్చి ఆ ప్రదేశం అంతా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు టూరిస్టులకు తెలిసేలా చేయాలని అందుకు గ్రామంలోని గిరిజనులు అధికారులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఈవో శ్రీనివాస్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, నరసింహా రావు, పంచాయతీ సెక్రటరీలు స్రవంతి, సురేందర్, ఏపీఎం హేమంత్ ని, ఏపీఎం హెచ్ఆర్డి నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ కుమార్ రెడ్డికే సాధ్యం

● కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు మేలు ● యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రెడపంగు రాము



**హుజూర్ నగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ కుమార్ రెడ్డికే సాధ్యమని, హుజూర్ నగర్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రెడపంగు రాము అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా భవన్లో ఏర్పాటుచేసిన టౌన్ యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా రూపుదిద్దుకోనున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ఓటింగ్ ప్రక్రియ ద్వారా తనకు విజయం అందించిన హుజూర్ నగర్ టౌన్ యూత్ కాంగ్రెస్ సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ కుమార్ రెడ్డికే సాధ్యమవుతుందని, హుజూర్ నగర్ టౌన్ అభివృద్ధిలో భాగంగా వెనుకబడిన వర్గాల వారికి, పేదలకు సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను సంక్రాంతికి పూర్తిచేసి ఇవ్వడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కంకణం కట్టుకొని పనిచేస్తున్నారని, రింగ్ రోడ్డు మిగిలిన 30 శాతం పనులు కూడా త్వరలోనే పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్నారని , ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు 8 కోట్ల రూపాయలతో నూతన నిర్మాణం ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేశారని, గోవిందపురం బ్రిడ్జికి రెండు కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ నూతన నిర్మాణం చేపట్టడానికి, పాత బస్టాండు పునరుద్ధరణకి శ్రీకారం చుట్టనున్నారని, హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్ కుమార్ రెడ్డి కే సాధ్యం అని మరొక్కసారి రుజువైందని, కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలనుసారం టౌన్ యూత్ కాంగ్రెస్ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, ఆ కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు స్థానం కల్పించనున్నట్లు , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడానికి పార్టీ బలోపేతం కోసం, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పిల్లి శివ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టే ముక్కుల రాములు, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు, దగ్గుపాటి బాబురావు, బొల్లెద్దు అరుణ్ కుమార్, ఊదర రంజిత్, కోల్లపూడి ప్రవీణ్, భారతం రాజు, కామల్ల రాజా, మెండ రమేష్, కందుల వెంకన్న, మాడుగుల దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి




**కొండమల్లేపల్లి, డిసెంబర్ 8 జనంసాక్షి :** దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున రెడ్డి మరిది నాయిని సుభాష్ రెడ్డి కుమారుడి శుభకార్య వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని తమ స్వగృహంలో ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని సుభాష్ రెడ్డి లత కుమారుడు కోడలు నాయిని పృణీత్ రెడ్డి సుచిత ల వివాహం శుక్రవారం హైదరాబాద్ లోని విఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆదివారం మండల కేంద్రంలోని తమ స్వగృహంలో పృణీత్ సూచిత నూతన దంపతుల రతం వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ రతం వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ముఖ్య అధికారులు, బంధుమిత్రులు ఆత్మీయులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారివెంట రాటకొండ సింధు పవన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది

**10 ఏళ్లలో చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేసి చూపించింది**

**కాంగ్రెస్ అంటే అభివృద్ధి అంటే అభివృద్ధి అంటే కాంగ్రెస్**

**మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య**



**మర్రిగూడ, డిసెంబర్ 8,( జనంసాక్షి):** తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ తెలంగాణ సచివాలయంలో నిర్మించడం పట్ల తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది అని మాజీ ఎంపిటిసివెంకటంపేట బాలయ్య కొనియాడారు, కానీ కొంతమంది బిఆర్ఎస్ వ్యక్తులు తెలంగాణ తల్లి పట్ల అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు, ఇలాంటి దుష్ప్రచారాలు చేసే వాళ్ళని సహించేది లేదని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేసి చూపించింది ఆయన అన్నారు, సోమవారం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు అందరు సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మార్గోని వెంకటయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, మెతరి శంకర్, జిల్లాఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మారగో ని మల్లేష్, కావలి శేఖర్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టెలో ఇమిడిపోయే పట్టు చీరను తయారుచేసిన నేతన్న నైపుణ్యం అద్భుతం

**డాక్టర్ గాదరి కిషోర్ కుమార్.. మాజీ ఎమ్మెల్యే**



**తుంగతుర్తి డిసెంబర్ 8 (జనంసాక్షి)** తన నైపుణ్యంతో అగ్గిపెట్టెలో ఇమిడిపోయే పట్టు చీరను తయారుచేసి సంచలనం సృష్టించి ప్రపంచానికి తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన నేతన్న నైపుణ్యం అద్భుతం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇటీవల నూతనంగా నిర్మించిన మార్కండేయ పద్మశాలి భవన్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ.. పద్మశాలీలు సమష్టి కృషి ఫలితంగా పద్మశాలి భవన్ ను నిర్మించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. నేతన్న లు చిన్నతనం నుండే మరమగాలపై ఆసక్తిని పెంచుకొని తన వృత్తినే జ జీవనోపాధిగా ఎంచుకొని ప్రజలకు కావలసిన వస్త్రాలను తయారు చూసేవారని అన్నారు అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పించిన చరిత్ర వారికి ఉందన్నారు. అట్టి నేతన్న మరో మారు తన కళాత్మకతను ప్రదర్శించి మరమగంపై అద్భుతమైన చిత్రాలను నేసి ప్రజలను ఆశ్చర్యపరిచిన చరిత్ర నేతన్నకు ఉందన్నారు. నాడు కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుల సంఘాలను ఆదరించిందన్నారు. వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలను నిర్మించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్,వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తిరుమల ప్రగడ రాహుల్, మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎనగందుల గిరి, కార్యదర్శి,అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీను, చేనేత జౌళి శాఖ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెండెం గణేష్ నేత,పెండెం రాంమ్మూర్తి,పద్మశాలి సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 8 ( జనంసాక్షి ) :** యువత స్వయం శక్తితో ఎదగాలని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్ లో గల సంతు ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ అండ్ ఫర్నీచర్ షాప్ ను ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం రోజు రోజుకు మహానగరాలకు ధీటుగా ఎంతో అభివృద్ధి చెందుతోందని పట్టణంలో ఎలక్ట్రానిక్ షోరూంలు ప్రారంభించుకోవడం ఎంతో శుభపరిణామం అన్నారు. వినియోగదారులు దూర ప్రాంతాలకు వెళ్లి, రవాణా ఖర్చులు చేసి ఇబ్బందులు పడేకంటే మన పట్టణంలోనే మహానగరా లకు ధీటుగా అన్ని శుభకార్యాలకు, గృహోపకరణాలకు, కుటుంబ సమేతంగా అవసరమయ్యే అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు లభించడం సంతోషకరమన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే విక్రయాలు ఉండాలని వినియోగదారులకు నాణ్యమైన సరళమైన ధరలకే ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బాలు నాయక్ ను సంతు ఎలక్ట్రానిక్ ప్రొపైటర్ తొనుకునూరి సంతోష్ తులసి దంపతులు అతిథిలను ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తొనుకునూరి సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, ముత్యాల సర్వయ్య, ఏడ్పుల గోవింద్, బిక్కు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వేంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, నీలా లక్ష్మయ్య, కిన్నెర హరికృష్ణ, మంగ్యా నాయక్, మాడ్గుల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి సైదులు, కోట్ల జగదీష్ పటేల్, సముద్రాల ధనయ్య, దాచేపల్లి నరేందర్, కర్నాటి శ్రీనివాస్, దాచేపల్లి ధనుంజయ, వస్కుల బక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ లోన్ తీసుకుంటే క్రెడిట్ స్కోరుపై ఎఫెక్ట్ పడుతుందా?

బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకునే వారి సంఖ్య ఈ రోజుల్లో పెరిగిందని చెప్పొచ్చు. చాలా బ్యాంకులు ఈ ఇయర్ ఎండ్‌లో లోన్ వడ్డీ రేట్లపై రాయితీలు కూడా కల్పిస్తున్నాయి. అయితే పర్సనల్ లోన్ల విషయాల్లో చాలా మందికి అపోహ ఉంటుంది. వ్యక్తిగత లోన్ తీసుకుంటే క్రెడిట్ స్కోరు దెబ్బతింటుందని అంటారు. మరి ఇది నిజమేనా?
డబ్బులు అత్యవసరంగా కావాలంటే.. చాలా మంది గతంలో ఫ్రెండ్స్ దగ్గరో, తెలిసిన వాళ్ల దగ్గరో అప్పు చేసేవారు. అయితే ఇప్పుడు ఆర్థిక అవసరాల కోసం.. బ్యాంకులు విరివిగా వ్యక్తిగత రుణాల్ని అందిస్తున్నాయి. దీనికి తోడు ఈ లోన్లకు ఎలాంటి పూచీకత్తు కూడా లేకపోవడంతో తీసుకునే వారి సంఖ్య పెరుగుతుంది. అయితే ఈ తరహా లోన్ల విషయంలో చాలా మందికి ఒక అపోహ వెంటాడుతోంది. పర్సనల్ లోన్లు తీసుకుంటే.. క్రెడిట్ స్కోరు దెబ్బతింటుందేమోనని చాలా మందిలో ఒక భావన ఉంటుంది. పర్సనల్ లోన్ తీసుకుంటే నిజంగానే క్రెడిట్ స్కోర్ తిబ్బతింటుందా?
సాధారణంగా బ్యాంకులు ఎక్కువ క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తులకు లోన్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. ఇక తక్కువ క్రెడిట్ స్కోరు ఉన్న వారికి ఇచ్చేందుకు మాత్రం వెనుకడుగు వేస్తాయని చెప్పొచ్చు. అవతలి వ్యక్తి లోన్ తిరిగి చెల్లించగలరా..? లేదా .. అనే దాని కోసం వారి క్రెడిట్ స్కోరు చెక్ చేస్తాయి. వారి క్రెడిట్ స్కోర్ మెరుగ్గా ఉంటే.. లోన్లు మంజూరు చేస్తాయి. తక్కువ ఉంటే ముఖం చాటేస్తాయి. మరి వ్యక్తిగత రుణం తీసుకున్నాక క్రెడిట్ స్కోరు దెబ్బతింటుందా? అన్న ప్రశ్న కొందరిని వెంటాడుతుంటాయి. ఇది కేవలం అపోహే.
పర్సనల్ లోన్ తీసుకున్నంత మాత్రాన క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడదు. ఇది మీ క్రెడిట్ స్కోరు పెరిగేందుకు దోహదపడుతుం దని చెప్పొచ్చు. మీ అవసరాలకు తగ్గిన పర్సనల్ లోన్ తీసుకొని టైంకు తిరిగి చెల్లింపులు చేస్తే క్రెడిట్ స్కోరు మెరుగవుతుంది. అందుకే.. పర్సనల్ లోన్ తీసుకొని పేమెంట్స్ చేస్తే మంచి క్రెడిట్ స్కోరు నిర్మించుకునేందుకు దోహదపడు తుంది. ఇంకా ఇది



భవిష్యత్తులో హోం లోన్ రూపంలో పెద్ద మొత్తంలో లోన్ తీసుకునే సమయంలో తక్కువ వడ్డీకే లోన్ పొందడంలో సహాయ పడుతుంది. ఒక లోన్ ఉన్నప్పుడే.. మరో లోన్ తీసుకుంటే మాత్రం క్రెడిట్ స్కోరుపై ఎఫెక్ట్ పడుతుంది. సాధారణంగా లోన్ మంజూరు చేసే సమయ ంలో బ్యాంకులు హార్డ్ ఎంక్వైరీ చేస్తాయి. అందుకే క్రెడిట్ స్వల్పంగా తగ్గుతు ందని చెప్పొచ్చు. లోన్ సకాలంలో చెల్లిస్తే క్రెడిట్ స్కోరు పెరుగుతుంది. లోన్ తీసుకున్నాక తిరిగి చెల్లింపుల విషయంలో.. ప్రణాళికాబద్ధం గా వ్యవహరించకుంటే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంటుంది.

# రాయితీలు, సబ్సిడీలు ఇంకొన్ని రోజులే..

ఎలక్ట్రిక్ స్కూటర్ కొనాలని చూస్తున్నారా? అయితే ఇదే త్వరపడాల్సిన సమయం. మోడల్ మారనున్న నేపథ్యంలోనే విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థలు ప్రస్తుతం రాయితీ ప్రకటిస్తూ.. విక్రయాలు పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే త్వరలోనే వీటి ధరల్ని భారీగా పెంచనున్నట్లు తెలుస్తోంది. ఆ వివరాలు చూద్దాం.
విద్యుత్ స్కూటర్ కొనాలనుకుంటే ఇదే మంచి సమయం. మోడల్ మారనున్న నేపథ్యంలో.. విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థలు ఇప్పుడు రాయితీలు ప్రకటిస్తూ.. విక్రయాలు కూడా పెంచుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఫలితంగా దాదాపు పెట్రోల్ స్కూటర్ల ధరకే ఇవి కూడా లభిస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఫేమ్ రాయితీ దూరం కానున్న తరుణంలో.. విద్యుత్ స్కూటర్ల ధరలు పెరిగే అవకాశాలున్నాయి. పండగల సమయాల్లో విద్యుత్ వాహనాల విక్రయాలు జోరుమీద సాగినా.. నవంబర్ నుంచి మాత్రం అంత డిమాండ్ కనిపించట్లేదు. ఇంకా కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న టైంలో ప్రస్తుత వాహనాలపై రాయితీలు ఇవ్వడం అనేది సాధారణమే. ఇప్పటికే చాలా సంస్థలు రాయితీ ప్రకటించాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్న మోడల్స్ విక్రయించుకునేందుకు తప్పదన్నట్లుగా ఈ రాయితీ ప్రక్రియ కొనసాగుతోంది.
పెట్రోల్ స్కూటర్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ స్కూటర్స్ ధర ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా అమ్ముడుబోయే ప్రముఖ సంస్థ స్కూటర్‌తో పోల్చి చూస్తే.. కొన్ని సంస్థల విద్యుత్ స్కూటర్ల రేట్లు దాదాపు రూ .30 వేలకుపైనే ఉన్నాయి. అందుకే కొత్తగా టూవీలర్స్ కొనాలనుకునేవారికి లపై ఆసక్తి ఉన్నప్పటికీ వెనుకడుగు వేసే పరిస్థితి. అందుకే.. ఇప్పుడు రాయితీలు ప్రకటించి వారిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి.
ఎలక్ట్రిక్ వాహనాల్ని తయారు చేస్తున్న అంకురాల నుంచి ప్రముఖ సంస్థల వరకు రాయితీల్ని ప్రకటించాయి. ఏథర్ తన 450, 450 మోడల్ వంటి స్కూటర్లపై రూ. 24 వేల వరకు రాయితీ సహా కార్పొరేట్ డిస్కౌంట్, ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్ ఈవెంట్ వంటి ప్రయోజనాల్ని కల్పిస్తోంది. ఇంకా క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేస్తే డిస్కౌంట్ ఇంకాస్త ఎక్కువే ఉంటోంది. మరో ఎలక్ట్రిక్ స్కూటర్ సంస్థ ఓలా తన 1ఎక్స్‌పై రూ. 20 వేల వరకు డిస్కౌంట్ ప్రకటించింది. దీనికి అదనంగా ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులపై రూ. 5 వేలు అదనపు డిస్కౌంట్ కూడా ఉంది. వడ్డీ రేటు 6.99 శాతం మాత్రమే ఉంది. ఇంకెలాంటి ఛార్జీల్లేవు.



ఇక హీరో మోటోకార్ప్ విడా వీ1 విద్యుత్ స్కూటర్‌పై ఏకంగా రూ. 28,500 భారీ రాయితీ ఇస్తోంది. దీంట్లో ఈఎంఐ ప్రయోజనాలు రూ. 7500, బ్యాటరీ వారంటీ పొడిగింపు రూ. 9529, నగదు రాయితీ రూ. 6500, వాహన బదిలీ బోనస్ రూ. 5 వేలు, లాయల్టీ, ఇతర కార్పొరేట్ ప్రయోజనాలు కలిసి ఉన్నాయి. టూవీలర్ కొనుగోలు కోసం 5.99 శాతం వడ్డీకే లోన్ అందించే ఏర్పాట్లు కూడా చేస్తోంది. విద్యుత్ వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్ సర్కార్.. ఫేమ్ పథకం తీసుకొచ్చింది. 2019 ఏప్రిల్ 1 నుంచి అందుబాటులోకి వచ్చిన ఫేమ్-2 స్కీమ్ కింద రూ. 10 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేసింది. 2024, 31తో ఈ గడువు ముగియనుంది. దీని కింద వాహన ధరల్ని బట్టి రాయితీ వస్తోంది. గరిష్టంగా రూ. 10 వేల వరకు ఇది ఉంది. జూన్‌లోనే రాయితీని రూ. 15 వేల నుంచి తగ్గించింది. ఇక సబ్సిడీని ప్రభుత్వం ఉపసంహరించుకుంటే.. వీటి ధరలు 25 శాతం వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగినట్లయితే 20230 కల్లా 30 శాతం ఎలక్ట్రిక్ వెహికిల్స్ ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం కష్టమవుతుం ది. ఇక దేశంలో 2030 నాటికి కోటికిపైగా విద్యుత్ వాహనాలు అమ్ముడయ్యే అవకాశాలున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

# రిటైర్మెంట్ తర్వాత రూ. లక్ష పొందాలా?



రిటైర్మెంట్ తర్వాత పింఛన్ వంటి ఆదాయం దాదాపు అందరికీ అవసరం అవుతుంది. మలి వయసులో నెల నెలా రూ. లక్ష వరకు ఆదాయాన్ని పొందేందుకు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలని నిపుణులు చెబుతుంటారు. అయితే ఇప్పుడు దీని గురించి చూద్దాం. ఎంత ఇన్వెస్ట్ చేయాలి.. రిటర్న్లు ఎలా వస్తాయి అనేది తెలుసుకుందాం. పదవీ విరమణ తర్వాత జీవితం చాలా కష్టంగా ఉంటుందని చెప్పొచ్చు. అప్పుడు వృద్ధాప్యంలో పనులు సొంతంగా చేసుకోలేరు. ఆరోగ్యం పెద్దగా సహకరించదు. ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. మెడిసిన్స్ కోసం ఎక్కువ ఖర్చుపెట్టాల్సి వస్తుంది. ఇంకా తదుపరి తరాలకు కూడా సంపద ఇవ్వాల్సి ఉంటుంది. దీని కోసం పెద్ద మొత్తంలో నిధి సమకూర్చడం అవసరం. దీని కోసం ముందు నుంచి సరైన ప్లాన్ చేసుకోవాలి.
చాలా మందికి రిటైర్మెంట్ తర్వాత ఆదాయం వచ్చే అవకాశాలు ఉండవు. అయితే.. పెట్టుబడులతో మాత్రం ఇది సంపాదించుకో వచ్చు. మ్యూచువల్ ఫండ్లలో వారు పెద్ద మొత్తంలో మదుపు చేసి.. అక్కడి నుంచి నెలనెలా ఫిక్స్‌డ్ మొత్తం పొందొచ్చు. అయితే అధిక మొత్తం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెట్టినప్పుడు.. ఒక్కసారి మార్కెట్ క్రాష్ అయ్యే పరిస్థితులు కూడా ఉంటాయి. అందుకే రిటైర్మెంట్ వయసులో పెద్ద స్థాయిలో ఆర్థిక ఆటుపోట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పెట్టుబడులు పెట్టాలి. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు ఎలాంటి పద్ధతులు పాటించి.. ఆర్థిక ఒత్తిడి తగ్గించుకోవాలి చూద్దాం.
మీ దగ్గర రూ. 1.37 కోట్ల రిటైర్మెంట్ మొత్తం ఉందనుకోండి. దీనిని ఒకేసారి మ్యూచువల్ ఫండ్స్ ద్వారా మార్కెట్లలో ఒకేసారి ఇన్వెస్ట్ చేయొద్దు. దీనిని మూడేళ్లకు విభజించి.. ఏదైనా తక్కువ రిస్క్ ఉండే హైబ్రిడ్ ఫండ్‌లో సిప్ (సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) చేయాలి. హైబ్రిడ్ ఫండ్స్.. డెట్, ఈక్విటీల కలయిక. అప్పుడు రిస్క్ కాస్త తక్కువగా ఉంటుంది. మూడేళ్ల పాటు ప్రతి నెల రూ. 3.80 లక్షల్ని హైబ్రిడ్ ఫండ్‌లోకి సిప్ చేయొచ్చు. ఇలా సిప్ చేసిన మొత్తంతో మూడేళ్ల కాలవ్యవధిలో (8 శాతం రాబడి అంచనాతో) దాదాపు రూ. 1.56 కోట్లు జమవుతాయి.
ఇప్పుడు ఆ మొత్తాన్ని 25 ఏళ్ల పాటు సిస్టమేటిక్ విత్‌డ్రా యల్ ప్లాన్‌తో ప్రతి నెలా రూ. లక్ష చొప్పున పొందొచ్చు. 25 ఏళ్ల తర్వాత మీ పెట్టుబడి మొత్తం దాదాపు రూ. 1.56 కోట్లు అలాగే మిగిలి ఉంటుంది. రాబడి 8 శాతం కంటే ఎక్కువ ఆశిస్తే.. పెట్టుబడిని తగ్గించుకో వచ్చు. నెలవారీగా రూ. లక్ష చొప్పున ఆదాయం రావాలంటే.. 8 శాతం రాబడి ఆశిస్తే పెట్టుబడి మొత్తం రూ. 1.56 కోట్లుగా ఉండాలి. 9 శాతం రిటర్న్లు చొప్పున చూస్తే రూ. 1.39 కోట్ల పెట్టుబడి ఉండాలి. 10 శాతం రాబడితో రూ. 1.26 కోట్లు, 11 శాతం రాబడి అయితే రూ. 1.15 కోట్లు అవసరం పడుతుంది. అదే గరిష్టంగా 15 శాతం రాబడి ఆశిస్తే మాత్రం రూ. 85 లక్షల పెట్టుబడి చాలు.

# మహిళలకు షాక్..



దేశీయంగా చూస్తే హైదరాబాద్ మార్కెట్లో తాజాగా 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 250 ఎగబాకగా.. ఏకంగా రూ. 75 వేల మార్కుకు చేరింది. ఇంకా స్వచ్ఛమైన బంగారం ధర 24 క్యారెట్లపై ఒక్కరోజే రూ. 230 పెరిగి ప్రస్తుతం రూ. 74,230 వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకింది. అంతకుముందు రోజు మాత్రం రేట్లు స్థిరంగా ఉండటం తెలిసిందే. ఇక 24 క్యారెట్స్ పసిడి రేటు రూ. 230 ఎగబాకి రూ. 73,380కి చేరింది. ఇక 18 గ్రాముల గోల్డ్ అయితే రూ. 76,540 వద్ద ఉంది. బంగారం ధరల బాటలోనే వెండి రేట్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఇవాళ రూ. 300 పెరిగి దిల్లీలో కేజీ రూ. 79,500 వద్ద ఉండగా.. వరుసగా 3 రోజుల వ్యవధిలో రూ. 2000 పెరిగింది. హైదరాబాద్‌లో చూస్తే రూ. 300 పెరిగి కిలో వెండి రూ. 81 వేలు పలుకుతోంది. 3 రోజుల్లో ఇక్కడ రూ. 1500 ఎగబాకింది. మరోవైపు ఇంటర్నేషనల్ మార్కెట్లో చూస్తే పసిడి రేట్లు భారీగా పుంజుకున్నాయి. స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2050 డాలర్లు దాటి ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ ధర 24.20 డాలర్ల వద్ద ఉంది. ఇక బంగారం, వెండి రేట్లు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయన్న సంగతి తెలిసిందే.



స్థానిక పన్ను రేట్లు ధరల్ని ప్రభావితం చేస్తుంటాయి. ఇక గోల్డ్ బాండ్ సిరీస్ సబ్‌స్క్రిప్షన్ నిన్నటితో (డిసెంబర్ 8) ముగిసింది. డిసెంబర్ 10న వీటిని జారీ చేయనుంది. గోల్డ్ బాండ్ గ్రాము ధరను రూ. 7899గా ఆర్‌బీఐ నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరో విడత ఫిబ్రవరిలో రానుంది.

# ఒకే భవనంలో 20 వేల మంది నివాసం..

సాధారణంగా నగరాల్లో ఎక్కువగా అపార్ట్‌మెంట్‌లు ఉంటాయి. ఈ అపార్ట్‌మెంట్‌లు తక్కువ స్థలంలో ఎక్కువ మంది నివసించేలా నిర్మిస్తారు. దీని వల్ల ఎక్కువ స్థలం వేస్ట్ కాకుండా ఎక్కువ మంది ఉండే అవకాశం ఉంటుంది. అయితే ఒక భవనంలో మాత్రం ఏకంగా 20 వేల మంది నివాసం ఉంటున్నారు. చైనాలోని హాంగ్‌జౌ నగరంలో ఉంది ఈ భవనం. దీని పేరు ది రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్. అయితే ఒక లగ్జరీ హోటల్ ఏర్పాటు చేద్దామని.. ఈ భారీ భవనాన్ని నిర్మించగా.. దాన్ని తర్వాత అపార్ట్‌మెంట్‌గా మార్చారు. 20 వేల మంది నివసిస్తున్నారు అంటే అది ఒక అపార్ట్‌మెంట్ లాగా కాకుండా ఒక చిన్న నగరాన్ని తలపించేలా ఉంటుంది. చైనాలోని హాంగ్ జౌ నగరంలో ఉన్న ఈ ది రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్ భవనం చూడటానికి ఎస్ ఆకారంలో ఉంటుంది. ఇందులో దాదాపు 39 అంతస్తులు ఉంటుంది. ఈ భవనం ఎత్తు 206 మీటర్లు. అయితే ఇందులో నివసించేవారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు అదే భవనంలో అందుబాటులో ఉంటాయి. ఆ బిల్డింగ్ దాటి బయటికి వెళ్లకుండా భారీ ఫుడ్ కోర్టు, స్విమ్మింగ్ పూల్, సెలూన్లు, సూపర్ మార్కెట్లు, ఇంటర్నెట్ కేఫ్ ఇలా కావాల్సిన అన్ని సదుపాయాలు ఉంటాయి. ప్రఖ్యాత సింగపూర్ శాండ్స్ హోటల్ డిజైనర్ అలీసియా లూ ఈ భవనాన్ని డిజైన్ చేశారు. 2013 లో ది రీజెంట్ ఇంటర్నేషనల్ భవనం ప్రారంభం అయింది. అయితే అప్పట్లో ఈ భవనం ఒక ప్రముఖ కట్టడంగా వార్తల్లో నిలిచింది. ఈ ది రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్‌ను చూసేందుకు చాలా మంది తరలివచ్చేవారు. ప్రస్తుతం ది రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్‌లో బిజినెస్‌మెన్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా వివిధ రంగాలకు చెందినవారు నివసిస్తున్నారు.
ఈ అపార్ట్‌మెంట్‌లో ఉన్న చిన్న రూంలకు నెలకు 220 డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.18 వేలు అద్దె వసూలు చేస్తున్నారు. ఇక బాల్కనీ సదుపాయంతో విశాలంగా ఉన్న గదులకు నెలకు 550 డాలర్లు అంటే రూ. 45 వేలు అద్దె చెల్లిస్తున్నారు. ఈ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలు, వీడియోలను బట్టి చూస్తే రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్ అద్దెదారులతో కిటకిటలాడుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 20 వేల మంది ఈ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండొచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతు న్నారు. ఈ అపార్ట్‌మెంట్ మొత్తం విస్తీర్ణం 2.6 లక్షల చదరపు మీటర్లు కావడంతో చైనాలోని అతి పెద్ద కట్టడాల్లో ఇది ఒకటిగా నిలిచింది.

# ఫ్రాన్స్ అదుపులో భారతీయులున్న విమానం..

గుర్తుతెలియని ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో 300 మందికిపైగా భారతీయులున్న విమానాన్ని అదుపులోకి తీసుకున్నారు ఫ్రాన్స్ అధికారులు. ఈ విమానం దుబాయ్ నుంచి మధ్య అమెరికా దేశం నికరాగ్వాకు వెళ్తోంది. అయితే, మార్గమధ్యంలో ఇంధనం నింపుకోడానికి పారిస్‌కు సమీపంలో ఉండే ఓ ఎయిర్ పోర్ట్ వద్ద విమానం దింపారు. కానీ, ఇంతలోనే ఎవరో ఇచ్చిన సమాచారంతో విమానం ఆపేశారు. అందులోని ప్రయాణికులను కిందకు దింపేసి ఇద్దర్ని అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. మానవ అక్రమ రవాణా జరుగుతోందని అనామక వ్యక్తి ఇచ్చిన సమాచారంతో 300 మందికిపైగా భారతీయులు ప్రయాణిస్తున్న విమానాన్ని ఫ్రాన్స్ అదుపులోకి తీసుకోవడం కలకలం రేగుతోంది. దీనిపై ప్యారిస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం ఓ ప్రకటన చేసింది. రొమేనియాకు చెందిన లెజెండ్ ఎయిర్‌లైన్స్ విమానం దుబాయి నుంచి నికరాగ్వాకు బయలుదేరినట్లు ఫ్రాన్స్ అధికారులు వెల్లడించారు. ఎయిర్‌బస్ ఏ340 విమానంలో మొత్తం 303 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు. ఇంధనం నింపుకొనేందుకు ప్యారిస్ సమీపంలోని వ్యాట్రీ ఎయిర్‌పోర్టులో విమానం దిగిన వెంటనే ఫ్రాన్స్ పోలీసులు చుట్టుముట్టారు. అందులోని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. మిగతా ప్రయాణికులకు బస ఏర్పాట్లు చేశారు. ఈ పరిణామాలపై లెజెండ్ ఎయిర్‌లైన్స్ తీవ్రంగా స్పందించింది. ఆ ఎయిర్‌లైన్స్ తరఫు లాయర్ లిలైనా బయకోకో మాట్లాడుతూ.. తాము ఎటువంటి తప్పు, నేరం చేయలేదని అన్నారు. అయితే ప్రాసిక్యూటర్లు అభియోగాలు నమోదు చేస్తే విమానయాన సంస్థ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆమె చెప్పారు. మరోవైపు, ఈ ఘటనపై ఫ్రాన్స్‌లో భారత రాయబార కార్యాలయం రంగంలోకి దిగింది. భారతీయ అధికారులు అక్కడకు చేరుకుని, ప్రయాణికులకు అవసరమైన ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. 'ఫ్రాన్స్ అధికారులు 303 మందితో కూడిన విమానం అదుపులోకి తీసుకున్న విషయం గురించి మాకు తెలియజేశారు. దుబాయ్ నుంచి నికరాగ్వా వెళ్తున్న విమానంలో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు.. ఫ్రెంచ్ విమానాశ్రయంలో సాంకేతికంగా నిలిపివేశారు. దౌత్య కార్యాలయ బృందం అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తోంది... ప్రయాణీకుల క్షేమ సమాచారంపై కూడా ఆరా తీశారు' అని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం ట్వీట్ చేసింది. అయితే, అమెరికా లేదా కెనడాలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించే ప్రయత్నంలో భాగంగా మధ్య అమెరికాకు వెళ్లాలని ప్లాన్ చేసి ఉండొచ్చని భావిస్తున్నారు.

# ఎంతటి మగాడికైనా దూకుడు తగ్గిపోతుందట!

ఎంత వారలైనా కాంతదాసులే.. చిన్నదాని వాలుచూపులకు చిత్తు కాని మగాడు ఉండరని చెబుతారు. వాలు చూపులే కాదు.. ఆడవారి కన్నీళ్లకు ఉండే పవర్ గురించి తాజాగా ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి రావడం విశేషం. సాధారణంగా ఆడవాళ్లు కన్నీళ్లు కారిస్తే.. ఎంతటి మగాడికైనా చిరాకు వచ్చేస్తుంది. మరింత కోపానికి గురవుతారు. అదే సమయంలో.. మగాడి కోపాన్ని అస్సలు అంగీకరించని ఆడోళ్లు.. కన్నీళ్లను కార్చేస్తుంటారు. వాటిని వాసన చూస్తే మాత్రం తగ్గిపోతారట. 'ఎంతవారలైనా కాంత దాసులే' అంటాడు త్యాగరాజస్వామి. తాజాగా, ఇజ్రాయేల్‌కు చెందిన శాస్త్రవేత్తలు కూడా దాదాపు ఇలానే అంటున్నారు. కాకపోతే వీరు ఆడవాళ్ల కన్నీళ్ల గురించి మాట్లాడుతున్నారు. వారి కన్నీళ్ల వాసన పీలిస్తే ఎంత దూకుడుగా ఉండే పురుషుడికైనా కళ్లెం పడిపోతుందని, శాంతస్వభావులుగా మారిపోతారని చెబుతున్నారు. ఆడవారి కన్నీళ్ల వాసన.. మగవారిపై అది చూపించే ప్రభావంపై ఇజ్రాయేల్‌లోని వీజ్‌మాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు శాస్త్రవేత్తలు అధ్యయనం చేపట్టారు.
మహిళల కన్నీళ్లలోని రసాయనాలు పురుషుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని ఈ పరిశోధనలో వెల్లడయ్యింది. ఇవి మగవాళ్లలో దూకుడు, దుందుడుకు స్వభావాన్ని తగ్గిస్తాయని అంటున్నారు. ఈ పరిశోధన ఫలితాలను 'ప్లాస్ బయాలజీ' జర్నల్ ప్రచురించారు. సాంఘిక కీమో సిగ్నలింగ్ ఈ ప్రక్రియ జంతువులలో సాధారణం అని తెలిసినప్పటికీ.. ఎలుకలలో చేపట్టిన పరిశోధనలో ఆడ ఎలుక కన్నీళ్లను వాసన చూసినప్పుడు మగ ఎలుక దూకుడు నిరోధించబడినట్టు గుర్తించారు. అయితే, ఈ ప్రక్రియ మానవులకు తక్కువగా అర్థం అవుతుందని భావించారు. ఈ పరిశోధనలో భాగంగా శాస్త్రవేత్తలు ఇద్దరు వ్యక్తుల గేమ్‌ను ఆడేటప్పుడు స్త్రీల భావోద్వేగ కన్నీళ్లు లేదా సెలైన్‌కు గురిచేశారు. మోసం చేస్తున్నారని నమ్మించడం, అవకాశం ఇచ్చినప్పుడు డబ్బును కోల్పోయేలా చేసి ఇతర ఆటగాడిపై ప్రతీకారం తీర్చుకునేలా వీరి ప్రోత్సహించారు. ఇదే సమయంలో మహిళల కన్నీళ్ల వాసనను పసిగట్టిన తర్వాత పురుషులలో ప్రతీకార దూకుడు ప్రవర్తన 40 శాతానికి పైగా తగ్గిందని పరిశోధకులు కనుగొన్నారు. ఈ సమయంలో ఎంఆర్ఐను ఉపయోగించి మగవారి మెదడు కార్యకలాపాలను కూడా అధ్యయనం చేశారు. రెచ్చగొట్టేలా ఆడుతున్నప్పుడు మెదడులోని దూకుడు కేంద్రాలైన ప్రిఫ్రంటల్ కార్టెక్స్, అంటేరియర్ ఇన్సులా మరింత చురుకుగా మారాయి. అయితే, మహిళ కన్నీళ్లను వాసన చూసినప్పుడు ఈ కేంద్రాలు అంత చురుకుగా మారలేదని బృందం కనుగొంది. 'వ్యక్తిగతంగా మెదడు చర్యలో ఎక్కువ వ్యత్యాసం ఉంటే, ఆట సమయంలో ఆటగాడు ప్రతీకారం తీర్చుకోవడం తక్కువగా కనిపిస్తుంది.. కన్నీళ్లు, మెదడు కార్యకలాపాలు, దూకుడు ప్రవర్తన మధ్య సంబంధాలకు సంబంధించి సామాజిక కెమో-సిగ్నలింగ్ ప్రక్రియ జంతువులలో మాత్రమే కాకుండా మానవుడి దూకుడుకు కారకం అని సూచిస్తున్నాయి' అని పరిశోధకులు తెలిపారు.

# హిందూ ఆలయంలో ఖలీస్థానీల విధ్వంసం..



విదేశాల్లో ఖలీస్థానీ వేర్పాటువాదులు రెచ్చిపోతున్నారు. కెనడా, అమెరికాలోని హిందూ ఆలయాలు, భారత రాయబార కార్యాయాలను టార్గెట్ చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో వీరి చర్యలు మితిమీరిపోతున్నాయి. తాజాగా, అమెరికాలోని స్వామి నారాయణ్ ఆలయంలోకి ఈ మూకలు ప్రవేశించాయి. అక్కడ భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు రాసి.. ప్రధాని మోదీని కించి పరిచే స్లోగన్స్ రాశారు. ఇటీవల కెనడాలో హత్యకు గురైన నిజ్జర్, పన్నూన్ హత్యకు కుట్ర పన్నారని భారత్‌పై విషం గక్కిన సంగతి తెలిసిందే. అమెరికాలో మరోసారి ఖలీస్థానీ వేర్పాటు వాదులు వీరంగానికి పాల్పడ్డారు. ప్రముఖ హిందూ దేవాలయంలో భారత్ వ్యతిరేక నినాదాలు రాసి.. విధ్వంసం సృష్టించారు. కాలిఫోర్నియా రాష్ట్రం నెవార్క్ స్వామినా రాయణ్ మందిర్ వాసన సంస్థాన్ ఈ ఫోటోలను ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఆలయ గోడలపై భారత్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు రాసినట్టు ఫోటోల్లో కనిపిస్తోంది. ఆలయానికి వచ్చేవారిలో భయాన్ని సృష్టించడానికి ఇటువంటి చర్యలకు పాల్పడినట్టు ఆ సంస్థ మండిపడింది. నెవార్క్ పోలీసులు, జస్టిస్ సివిల్ రైట్స్ విభాగం కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన భారత్.. చర్యలను ఖండించింది. 'కాలిఫోర్నియా నెవార్క్‌లోని ఎస్ఎంవీఎస్ శ్రీ స్వామినారాయణ్ మందిరంలో భారత వ్యతిరేక నినాదాలు రాసి.. విధ్వంసానికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఈ ఘటన భారతీయ సమాజం మనోభావాలను దెబ్బతీసింది.. దీనిపై అమెరికా అధికార వర్గాలు తక్షణమే దర్యాప్తు చేపట్టి.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం' అని ఇండియన్ ఎంబసీ ట్వీట్ చేసింది. అయితే, అమెరికా, కెనడాలోని హిందూ దేవాలయాల్లో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఖలిస్థాన్ మద్దతుదారుల కార్యకలాపాలను తీవ్రతరం చేయడంపై భారత్ ఇంతకుముందు ఆందోళన వ్యక్తం చేసింది. వివిధ దేశాలలో వేర్పాటువాద ఉద్యమాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలు, వ్యక్తులను అరికట్టింది. ఆగస్టులో కెనడాలోని సర్రేలోని ఒక దేవాలయాన్ని ఖలిస్తానీ మద్దతుదారులు ధ్వంసం చేశారు. బ్రిటిష్ కొలంబియాలోని పురాతన దేవాలయాలలో ఒకటైన సర్రేలోని లక్ష్మీ నారాయణ్ మందిర్ గోడలు, గేటుపై ఖలిస్తాన్ అనుకూల పోస్టర్లు అతికించారు. ఉగ్రవాది హర్‌దీప్ నిజ్జార్ హత్యలో భారత్ పాత్రపై కెనడా దర్యాప్తు చేపట్టాలని పోస్టర్లలో డిమాండ్ చేశారు.
కాగా, నిజ్జార్ హత్యలో భారతీయ ఏజెంట్ల పాత్ర ఉందని ఆరోపణలు చేసిన కెనడా.. ఇంత వరకూ ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. ఇదే సమయంలో ఖలీస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ హత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తూ ఓ భారతీయుడ్ని అమెరికా అదుపులోకి తీసుకుంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చిన భారత్.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఆధారాలు సమర్పిస్తే దర్యాప్తు చేపడతామని స్పష్టం చేసింది.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 09 డిసెంబర్ 2024

# చందా న్యూరో అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 08 (జనంసాక్షి)**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జగిత్యాల రోడ్డులో ఆధునిక వైద్యసదుపాయాలతో ఏర్పాటు చేసిన చందా న్యూరో అండ్ ట్రామా కేర్ సెంటర్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి స్థాపించబడిందన్నారు. ఈ ఆస్పత్రి కరీంనగర్ ప్రజల కోసం మరింత మేలు చేస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ తరహా వైద్య సేవలు చందా న్యూరో ట్రామా కేర్ లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చందా శ్రీనివాసరావు, ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ కలువ లీలా శర్వాణి మాట్లాడుతూ ఆధునిక వైద్య పరికరాలతో సహా క్లిష్టమైన న్యూరో ఆపరేషన్లకు కూడా చేస్తామని తెలిపారు. రోగుల ఆరోగ్య సేవల కోసం ఈ ఆసుపత్రిని ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను ఆసుపత్రి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పి. కిషన్, జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, డాక్టర్ రఘురామన్, ఆవోపా అధ్యక్షుడు కట్కూరి సుధాకర్, కార్పొరేటర్ వంగల శ్రీదేవి
పవన్, రాపర్తి విజయ, బండా సుమ రమణారెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇషా జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు కొత్తపల్లి టీం ఎంపిక



**గంభీరావుపేట డిసెంబర్ 8 (జనం సాక్షి):**

గంభీరావుపేట జాతీయ త్రో బాల్ పోటీలకు కొత్తపల గ్రామం ఎంపిక అయింది. ఇందులో భాగంగా,డిసెంబర్ 01 తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం లో రాష్ట్రస్థాయి త్రోబాల్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు కూడా పార్టిసిపేషన్ చేయడం జరిగింది. దీనిలో కొత్తపల్లి వారియర్ టీం అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఉత్కంఠ పోరులో ఫైనల్ కి వెళ్లి రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయస్థానం సాధించడం జరిగిందని జట్టు కోచ్ మరియు జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల %ూణ% భాను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొత్తపల్లి త్రో బాల్ టీం జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. దీనికిగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను మరియు జట్టు కోచ్ భాను అభినందించడం, జరిగింది. అదేవిధంగా కొత్తపల్లి గ్రామస్తులు, మరియు క్రీడాకారుల కుటుంబ సభ్యులు, ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించడం జరిగింది. జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి మరియు కొత్తపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలు డిసెంబర్ 31వ తేదీ నుండి తమిళనాడులోని కోయంబత్తూర్ లో జాతీయస్థాయి పోటీలు ప్రారంభం కానున్నాయి.

ఈ కాంపిటీషన్స్ లో భాగంగా కొత్తపల్లి టీం జట్టు కోచ్ భాను గారి నేతృత్వంలో శిక్షణ తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ముఖ్య అతిథులుగా సింగర్ మంగ్లీ మరియు రామ్ మిరియాల,నటి శిల్పారెడ్డి, తెలంగాణ స్టేట్ చైర్మన్ శివసేనారెడ్డి హాజరు కావడం జరిగింది

# వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 డబ్లు.ఎల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 08 (జనంసాక్షి) :**



వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 డబ్లు.ఎల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో జరిగింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 వాకర్ సంఘాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన వాకర్ సంఘాలకి డిస్టిక్ 303 గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాకర్ సంఘాలకి చార్టర్ నంబర్లు ఇవ్వడం జరిగింది. వరంగల్ కేంద్రంగా 303 నుండి కరీంనగర్ జిల్లాను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా వాకర్ సంఘాలు సమావేశంలో కోరడం జరిగింది. ఈనెల 28, 29 ఏలూరులో జరిగే వాకర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కి కరీంనగర్ జిల్లా నుండి వాకర్ ప్రతినిధులు హాజరు కావాలని గవర్నర్ కోరారు. నడవండి-నడిపించండి ఆరోగ్యమే మహాభాగ్యం అనేది వాకర్ ఇంటర్నేషనల్ ప్రధాన సూక్తి ఈ సమావేశానికి

కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్రావు అధ్యక్షత వహించగా ఎలెక్ట్ గవర్నర్ భారతి, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రాజు, డిప్యూటీ గవర్నర్లు జగదీశ్వర్ గౌడ్, రవీందర్, రమణారెడ్డి,వెంకట్రెడ్డి, శ్రీనివాస్, కె.తిరుపతి, రవీందర్ గౌడ్, శ్రీనుగౌడ్, రవీందర్ రెడ్డ, కిషన్ రావు, అశోక్
తిరుపతి, ఉమ్మడి జిల్లా అసోసియేష అధ్యక్ష , కార్యదర్శులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఇంట్లో సందడి చేసిన బ్రహ్మానందం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 (జనం సాక్షి)**

కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ ఇంట్లో ఆదివారం హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం సందడి చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఇంటికి హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం వచ్చి సందడి చేశారు, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు, బ్రహ్మానందం వచ్చిన విషయం తెలుసుకున్న,అభిమానులు స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి సెల్ఫీలు ఫోటోలు దిగారు, అనంతరు బ్రహ్మానందం మాట్లాడుతూ, విబూస్ బ్రోచర్ లాంచింగ్ వచ్చాను చాలా సంతోషంగా ఉందని చెప్పారు,ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు,

# మేము చేసే అభివృద్ధిపై ఆరోపణలు చేస్తే..



**ప్రజలే సమాధానం చెబుతారు..**
**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..**

**గోదావరిఖని, జనం సాక్షి:**

స్థానిక ఇంద్రనగర్ 38 వ డివిజన్ లో టీ యూ ఎఫ్ ఐ డి సీ 3 కోట్ల 76 లక్షల రూపాయలతో నాల పనులను ప్రారంభించడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు. 25 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని పనులను మనం గెలిచిన 6 మాసాల్లో చేసి మార్పు చూపించిన ఘనత మీ అందరిదన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 900 వందల మీటర్ల మేజర్ నాల పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

రామగుండం మున్సిపల్ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు గా మేజర్ నాల పనులు జరుగుతున్నా తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి పనులను పరిశీలించి సంతృప్తి వ్యకపర్చిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.రామగుండం నియోజకవర్గం లో మార్పు మొదలైందని దాదాపు 25 సంవత్సరాలుగా ఈ పరిశ్రామిక ప్రాంతంలో ప్రజల మధ్యలోనే ఉన్నట్టు గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధిని నోచుకోలేదని గుర్తు చేశారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేక చెత్తచెదరం కురుకుపోయి చెడు వ్యర్థాలతో దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యేవారని పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణం వెడల్పు లైటింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు 500 కోట్ల రూపాయలు మంజూరు కాగా 200 వందల 80 కోట్ల వ్యాయామంతో టెండర్లు పూర్తయ్యాయి పనులు ప్రారంభమయ్యాన్ని తెలిపారు. మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేసామన్నారు.ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా అద్భుతంగా నియోజకవ ర్గానికి పూర్వ వైభవంతో పాటు ఈ ప్రాంతంలో అనేక సదుపాయాలు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి దేంగా పనిచేస్తున్న మాకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధిపై దృష్టి సరిస్తూ ముందుకు వెళ్తున్నామని ఆరోపణలు చేసే వారికి మేం చేస్తున్న అభివృద్ధి సమాధానం అంటూ పేర్కొన్నారు.
రామగుండం ప్రజలు ఎన్నికల ముందు ఏదైతే మార్పు కావాలని కోరుకున్నారో ఆ మార్పును యేడాది పాలన లోనే సాదించుకున్నాం , ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో నాకు సహకారాన్ని అందిస్తున్న నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అదేవిధంగా నా వెంట నడుస్తూ నాకు చేదోడువాదోడుగా ఉంటున్న నా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి ప్రజలు ఇచ్చిన , ప్రజలు మెచ్చిన పాలనను అందించడంలో శక్తి వంచన లేకుండా మీలో ఒక్కడిగా కలిసి రామగుండానికి పూర్వవైభవం తీసుకురావాడినికి మనం ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం.25 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని అనేక కార్యక్రమాలు మనం గెలిచిన 6 నెలల్లో చేసి మార్పును రామగుండం ప్రజలకు చూపించిన ఘనత మీ అందరిదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 (జనం సాక్షి)**



మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారు లోని భవానిపేట్ స్టేజి వద్ద ఉగ్రవాయ గ్రామానికి చెందిన లింగం అనే వ్యక్తిని, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అటువైపు వెళుతున్న చైర్ పర్సన్ తన కారు ఆపి, అంబులెన్స్ కి సమాచారం ఇచ్చి అంబులెన్స్ వచ్చేవరకు దగ్గరుండి చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# బిచ్కుంద నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం



**జుక్కల్ /బిచ్కుంద డిసెంబర్ 8 (జనంసాక్షి):**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లోగల వాజీద్ నగర్ గ్రామంలో ఆదివారం నాడు బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరయ్యారు. బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ కొంగల శంకర్ మరియు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన నూతన కమిటీని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అభినందనలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని దానికి నిదర్శనం ఈ మధ్య నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు అని, అంతేకాకుండా స్పోర్ట్స్ స్కూల్, నర్సింగ్ కాలేజీలను కూడా నియోజకవర్గానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. నిజామాబాద్ లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని జుక్కల్ నియోజకవర్గానికి తరలిస్తామని చెప్పారు. అలాగే నిజాంసాగర్ ప్రాజెక్టు, కౌలాస్ నాలా, కౌలాస్ కోట ను పర్యాటకంగా అతి త్వరలో అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. గుల్ల గ్రామం నుండి సిరిసిల్ల వరకు హైవే నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని మరియు మద్నూర్ నుండి బోధన్ వరకు నేషనల్ హైవే నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇలా అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికై కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీలో మంచి క్రమశిక్షణ కలిగిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం తప్పక లభిస్తుందని కావున కార్యకర్తలు పార్టీ కొరకై అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,ప్రజలు మరియు పాల్గొన్నారు.

# తిరిగొచ్చిన ఎఫ్‌పీఐల పెట్టుబడులు.. మొదటి వారంలో మార్కెట్లోకి 24,454 కోట్లు

**ముంబై:డిసెంబర్ 8 (జనంసాక్షి):** గత రెండు నెలల నుంచి దేశీయ మార్కెట్ నుంచి పెద్ద ఎత్తున నిధుల్ని వెనక్కి తీసుకున్న విదేశీ మదుపర్లు డిసెంబర్ ప్రారంభం నుంచి నికర కొనుగోలు దారులుగా నిలిచారు. డిసెంబర్ మొదటి వారంలో మొత్తం రూ.24,453 కోట్లను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు కాస్త స్థిరంగా ఉండటం, అమెరికా ఫెడ్ రేట్ల తగ్గింపు అంచనాల మధ్య ఈ ఎఫ్ఐఈలు దేశీయ మార్కెట్‌లో తిరిగి పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. నవంబర్ నెలలో అమ్మకాలతో హడలెత్తించిన విదేశీ పోర్ట్ ఫోలియో మదుపర్లు.. చాలా రోజుల తర్వాత కొనుగోలుదారులుగా మారారు. నవంబర్ చివరల్లో మెల్లగా కొనుగోళ్లకు దిగిన ఎఫ్‌పీఐలు డిసెంబర్‌లో నికర కొనుగోలుదారులుగా నిలిచారు. ఇది దేశీయ ఆర్థిక అవకాశాలపై పెరుగుతున్న విశ్వాసాన్ని చూపుతోంది. సెప్టెంబర్‌లో రూ.57,724 కోట్ల నిధుల్ని మార్కెట్లోకి తీసుకొచ్చిన ఎఫ్‌పీఐలు, అక్టోబర్‌లో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నారు. నవంబర్‌లో నికరంగా రూ.21,612 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఎఫ్ఐఐల కొనుగోళ్లు క్రమంగా పుంజుకొనే అవకాశం ఉందని మార్కెట్ నిపుణలు అంచనా వేస్తున్నారు.



# రాష్ట్ర స్థాయి సినియర్ కబడ్డి కీ పేట్ సంగం క్రీడాకారిణి

**గాంధారి డిసెంబర్ 8 జనం సాక్షి**





రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డి పోటీలకూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం, విద్యార్థిని నేనవత్ సుచరిత, ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారా స్వామి, తెలిపారు. ఈ నెల 5న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లయోలా పాఠశాలలో, జరిగిన ఎంపిక పోటీల్లో అద్భుత క్రీడా ప్రదర్శన చేయడంతో, ఆమెను నిర్వాహకులు ఎంపిక చేసి నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈదే నెల 8 నుండి 10 వరకు హైదరబాద్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలకు, కామారెడ్డి జిల్లా నుండి ప్రాతినిద్యం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుచరిత ఎంపికలో పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

# హాస్టళ్ళ నిర్వహణలో అవకతవకలు



వనపర్తి,డిసెంబర్08 (జనంసాక్షి)

వనపర్తి జిల్లాలోని అన్ని రకాల హాస్టళ్ళ నిర్వహణలో పలు అవతవకలు జరిగాయని బీఆర్ఎస్ వీ నేతలు వెల్లడించారు ఆదివారం స్థానిక నాగవరం సమీపంలో గల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వీ గురుకులాల బాట ఇన్ చార్జి శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, గురుకుల సంస్థల మాజీ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,బీఆర్ఎస్ వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫైవ్ మెన్ కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 8 గురుకులాల బాట కార్యక్రమం చేపట్టామని అన్నారు. గత వారం రోజులుగా అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ సందర్శించి సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు . వారం రోజులుగా నిర్వహించిన గురుకుల బాట కార్యక్రమంలో అనేక సమస్యలు, ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విద్యార్థులకు భోజనం అందియ్య కపోవడం, కారంతో అన్నం పెట్టడంలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టేందుకు ఈ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఏ గురుకుల పాఠశాల సందర్శించిన విద్యార్థుల సమస్యలే కనిపిస్తున్నాయ తప్ప వారు బాగున్నట్లు మాకు ఎక్కడ అనిపించలేదన్నారు. ప్రభుత్వంలో కీలక మంత్రి పదవిలో ఉన్న జూపల్లి కృష్ణారావు సొంత నియోజకవర్గంలో దొడ్డు బియ్యంతో విద్యార్థులకు భోజనం అందించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. చిట్యాల గురుకుల పాఠశాల సందర్శించినప్పుడు విద్యార్థులు రోడ్డు మీద కూర్చొని భోజనం చేస్తుంటే మనసు బాధ కలిగిందని, జిల్లాలోని అనేక గురుకులాల్లో డైనింగ్ హాల్ వసతి లేకపోవడం, ఆర్ఓ ప్లాంట్ వాటర్ లేకపోవడం, చార్జెస్ రాకపోవడం ఇవన్నీ సమస్యలు విద్యార్థులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలలో అనేక మంది విద్యార్థులు పాము కాటుతో, ఫుట్ పాయిజాన్లతో విద్యార్థులు చనిపోతున్నారని వారిని ప్రభుత్వం పట్టించుకోవట్లేదని చెప్పారు. మురిగిపోయిన కూరగాయలు, కుళ్ళిపోయిన టమాటలు, ఎక్స్పైర్ అయిపోయిన వంట సామాగ్రి కనిపించాయని, రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు చనిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదన్నారు. గురుకులాల్లో అనేకమైన ఇబ్బందులు ఉన్నాయని, డ్రైనేజ్ బాత్రూం డోర్ లేవని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో 44 మంది విద్యార్థులు ఫుట్ పాయిజన్లతో చనిపోయిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, ఎండి. నవాజ్ షరీఫ్ , అఖిలేంధర్, మన్సూర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరికోతలు

రాజోలి, డిసెంబర్ 08 (జనంసాక్షి)

: మండలంలోని తూర్పు గార్లపాడు, పచ్చర్ల, పడమటి గార్లపాడు, తుమ్మిళ్ల, మానుదొడ్డి, చిన్న ధన్వాడ గ్రామాలల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. తుంగభద్ర నది కింద రైతులు సాగు చేసిన వరి పంటలు కోతకు రావడంతో పంటను కోసేందుకు రైతులు బిజీ అయ్యారు. వరి కోత మిషన్లు సైతం గ్రామాల్లోని పంట పొలాలకు చేరుకున్నాయి. మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో వరి కోతలు జోరందుకున్నాయి. వరికోత యంత్రానికి గంటకు రూ. 2,500 ఉండగా, ప్రస్తుతం గంటకు రూ. 3,000 పైగా పెంచడం జరిగింది.





# రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో మక్తల్ విద్యార్థి

మక్తల్ డిసెంబర్ 08 (జనంసాక్షి)

మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న హరికుమార్ విద్యార్థి హైదరాబాద్ లోని ఆరోరా కళాశాల రామంతాపూర్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో హరికుమార్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించి విశ్వహిందూ పరిషత్ ప్రాంత అధికారుల చేతుల మీదుగా తన తల్లిదండ్రుల సమక్షంలో బహుమతిని, ప్రశంసా పత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి హరి కుమార్ ను మరియు తల్లిదండ్రులు శారదమ్మ, కథలప్పను విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ మక్తల్ ప్రతినిధులు వి. భీమ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, వాకిటి భీమన్న, మల్లికార్జున రావు, పసుపుల భీమేష్, రాహుల్ నరేష్ కుమార్, మూర్తి, అక్షయ్, నాగరాజు రవీందర్ రెడ్డి అభినందించారు.

# వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్స్ యూత్ గేమ్స్‌లో 4వ స్థానంలో భారత్

## -ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్ల విజయాలు

హైదరాబాద్ (జనంసాక్షి)

ఆధునిక పారా స్పోర్ట్స్ అకాడమీ, రీహాబిలిటేషన్ సెంటర్ ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్)లో శిక్షణ పొందిన పారా అథ్లెట్లు అసాధారణ విజయాలు సాధించారు. రంగారెడ్డి జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయ (జేఎన్వీ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చదువుతున్న ఈ యువ ఛాంపియన్లు థాయ్‌లాండ్‌లోని రచ్చసింహలో నిర్వహించిన వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్ యూత్ గేమ్స్ 2024లో భారతదేశానికి నాల్గవ ర్యాంకు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్లో శిక్షణ పొందిన ఈ అథ్లెట్లు మూడు రోజుల్లో 16 మెడల్స్ (5 బంగారం, 8 వెండి, 3 కాంస్యం) గెలుచుకున్నారు.ప్రథమేష్ (16) మహారాష్ట్ర నుంచి 80 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లో రెండు రజత పతకాలు



సాధించారు. దేవేంద్ర (14) అండర్ 17 కేటగిరీ తెలంగాణ నుంచి షాట్ పుట్, డిస్కస్ త్రోలో రెండు బంగారు పతకాలు, స్ప్రింటింగ్‌లో ఒక రజత పతకం, జ్యోతి (16) హర్యానా నుంచి 20 ఏళ్లలోపు కేటగిరీలో జావెలిన్ త్రోలో ఒక బంగారు పతకం డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో రెండు రజత పతకాలు, శివాని (16) ఆంధ్రప్రదేశ్ నుంచి 20 ఏళ్లలోపు కేటగిరీ షాట్‌పుట్‌లో ఒక బంగారు పతకం, సతీష్ (14) అండర్ 17 కేటగిరీలో షాట్ పుట్, డిస్కస్ త్రోలో రెండు రజత పతకాలు, ప్రీతమ్ (15) హర్యానా నుంచి అండర్ 17 కేటగిరీలో షాట్‌పుట్‌లో ఒక రజత పతకం, జావెలిన్ త్రోలో ఒక కాంస్య పతకం, జాను (16) అండర్ 17 కేటగిరీలో షాట్ పుట్, జావెలిన్ త్రోలో రెండు కాంస్య పతకాలు, లక్ష్మీకాంత్ (16) కర్ణాటకకు చెందిన 20 ఏళ్లలోపు కేటగిరీలో ట్రిపుల్ జంప్‌లో ఒక బంగారు పతకం గెలుచుకున్నారు. ఇన్వెస్కో, ఆల్కాన్, జీఎంఎంసీఓ సహా దాని మద్దతు దారులకు ఆదిత్య మెహతా ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది. మాకు పెద్ద కలలు కనడానికి, మాపై నమ్మకం పెట్టుకునే ధైర్యాన్ని ఆదిత్య మెహతా ఫౌండేషన్ శిక్షణ మద్దతు తిరుగులేనిదని ఒక క్రీడాకారుడు తెలిపారు.

# రాజన్న ఆలయానికి ఆర్జేసి క్యాడర్ ఈఓను నియమించాలి....

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8



(జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆలయానికి రీజనల్ జాయింట్ కమీషనర్ క్యాడర్ గల ఆలయానికి తరుచుగా,అసిస్టెంట్ కమీషనర్ క్యాడర్ మరియు డిప్యూటీ కమీషనర్ క్యాడర్ గల కార్యనిర్వాహనది కారులను దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించడం సరైనది కాదని రాజన్న ఆలయ మాజీ ధర్మకర్త పొలాస నరేందర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి స్వామివారి దర్శనానికిప్రతినిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు.రాజన్న ఆదాయం సుమారు రూ 100 కోట్లు వరకు పెరిగిందన్నారు.గతంలో అర్జే సి క్యాడర్ గల ఈఓ లుగా శంకర్ రెడ్డి,ఏబి కృష్ణారెడ్డి, అరుణకుమారి, రఘుపతి లాంటి వారు ఎందరో నియమించబడ్డారు. ఆర్జేసి క్యాడర్ గల ఈఓ లనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆలయానికి ధర్మకర్తల మండలి లేదా ఆలయ అభివృద్ధి కమిటీ లేదా ఆలయ సలహా మండలిని ఏర్పాటు చేయాలన్నారు. ఆలయానికి రూ100 కోట్ల ఆదాయం కల్గిన ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కూడ చాల సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఆలయానికి ధర్మకర్తల మండలి, ఆలయ అభివృద్ధి కమిటీ,ఆలయ సలహా మండలి పేరిట ఏదేని ఒక కమీటీ ఉన్నట్లయితే సమస్యలువెంటనే పరిష్కారం అవుతాయన్నారు.ఆలయ అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగుతుందన్నారు.ఏ కమిటీ లేకపోవడం వలన,అర్జేసి క్యాడర్ గల ఈఓ లేకపోవడం వలన సరియైన నిర్ణయాలు తీసుకోలేక ఆలయ ఉద్యోగుల సమస్యలుఅభివృద్ధికి అంబంధించిన నీటి సౌకర్యం,శానిటేషన్,మురుగు కాల్వల నిర్మాణం,రోడ్ల నిర్మాణం,కోడెల నిర్వహణ తదితర వంటి అభివృద్ధి పనులు జరుగుటలో చాల జాప్యం జరుగుతుందన్నారు.కమిటీతో పాటుగా ఆర్జేసి.క్యాడర్ గల ఈఓ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాజన్న ఆలయ అనుబంధ దేవాలయాల పునర్నిర్మాణం చేపట్టాలి.... రాజన్న ఆలయానికి పురాతన అనుబంధ దేవాలయాలైన శ్రీ భీమేశ్వరాలయం, శ్రీ నగరేశ్వరాలయం, శ్రీ కేదారేశ్వర స్వామీ వారి ఆలయాలతో పాటుగా ఇతరత్రా ఆలయాల అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగాలన్నారు.పురాతనమైన ఇట్టి అనుబంధ ఆలయాలు రోజు,రోజుకు సితిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు.ఆలయానికి ధర్మకర్తల మండలి లేకపోవడం వలన కొన్ని పండుగలు మొక్కుబడిగా జరుగుతున్న యని ఉదాహరణకు శ్రీ త్యాగరాజ స్వామీ వారి ఆరాధన వంటి గొప్ప కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారన్నారు .ఆలయం ఆధ్వర్యంలో ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.రాజన్న ఆలయానికి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయం ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు.మహాశివరాత్రి జాతరకు మొక్కుబడిగా రెనోవేషన్ కమీటీ ఏర్పాటు.మహాశివరాత్రి జాత్రాకు తాత్కాలికంగా మొక్కుబడిగా వారం రోజుల కొరకు రెనోవేశన్ కమిటీ వేసి చేతులు దులుపు కుంటున్నారని, రెనోవేషన్ కమిటీ వచ్చే వరకే అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రెనోవేషన్ కమిటీ రాగానే వారికి దర్శనం,భోజనం ,పాసులు,బ్యాడ్జీలు ఇచ్చి అధికారులు చేతులు దులుపు కుంటున్నరాన్నారు. రెనోవేషన్ కమిటీ శివరాత్రి జాతరకు ఆరు మాసాల ముందే ఏర్పాటు చేస్తే వారి సూచనలు,సలహాలు,పనులు ఏర్పాట్లలో బాగస్వాములు అవుతారన్నారు.
తక్షణమే ఆలయానికి రీజనల్ జాయింట్ కమీషనర్ క్యాడర్ గల కార్యనిర్వాహనాధికారిని మరియు ధర్మకర్తల మండలి,లేదా అభివృద్ధి కమిటీని ,లేదా సలహా కమిటీని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కోరారు.

# మూగబోయిన ప్రజా గొంతుక పోటు

ఖమ్మం టౌన్ , (జనం సాక్షి)



: ప్రజల పక్షాన రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం ప్రశ్నిస్తూ పోరాడే పోటు ప్రసాద్ మరణంతో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ మరణం ఓ షాక్ అని ఊహించని ఈ పరిణామం నుంచి కోలుకోవడం పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికరమేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి గురై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నారు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

**తుదిశ్వాస వరకు పోరాడిన ప్రసాద్ : పువ్వాడ నాగేశ్వరరావు**

పోటు ప్రసాద్ తుద్విశ్వాస వరకు ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ విద్యాభ్యాసం కోసం ఖమ్మం వచ్చిన ప్రసాద్ విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగారని కమ్యూనిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పలు సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటంలో ముందు భాగంలో నిలిచారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబం యావత్ పార్టీకి అంకితమై పనిచేసిందని సమాజ మార్పు కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం వెలకట్ట లేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కడ వరకు ప్రయత్నించడమే అత్యుత్తమ కమ్యూనిస్టు లక్షణమని ఆ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ ఉండాలని పువ్వాడ సూచించారు.

**జిల్లా శాఖను ఆదర్శంగా నిలిపారు :పల్లా వెంకట రెడ్డి**

కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేళ ఖమ్మం జిల్లా సమితిని రాష్ట్రంలోనే మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిపిన ప్రసాద్ మహోన్నతుడని నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జన్మించిన పోటు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబానికి ఎనలేని చరిత్ర ఉందని ఆ కుటుంబ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదర్శవంతమైన విప్లవకారున్ని పార్టీ కోల్పోయిందన్నారు.

**ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ప్రసాద్: ముప్పాళ్ళ**

ఆదర్శవంతమైన కమ్యూనిస్టులలో పోటు ప్రసాద్ ఒకరని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే. ఆయనకు ఇచ్చే నివాళి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ లొక్యం ఉండని అదే సమయంలో బాధ్యతల విషయంలో రాజీపడే వాడు కాదన్నారు. ఈ సభలో ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, ఎ. వనజ, బాగం హేమంతరావు, పశ్య పద్మ, ఎస్ కె సాబీర్పాషా, మహ్మద్ మౌలానా, గుమ్మడి నర్సయ్య, ఆవునూరి మధు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, పోతినేని సుదర్శన్, పోట్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.




ప్రసాద్ సంస్మరణ సభలో అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది

## మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్వాడ మండలం కిష్టంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటల కొనుగోలుకు సరిపడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. వాతావరణ మార్పులతో వర్షాలు పడుతాయని ఆందోళనలో రైతులు ఉన్నారని, వర్షాలు పడితే కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తాట్పత్రిలు కూడా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదని, సభలు సమావేశాల్లో బోనస్ ఇస్తున్నామని రైతులను మోసగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుందని, ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అన్ని హామీలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రజలను



మోసగించేందుకు ప్రయత్నిస్తుందని, కానీ తెలంగాణ రైతులు, తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారిని, కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించి, 500 భోను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు అందరికీ ఇప్పటికి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు. పంటకు పెట్టుబడి సహాయం కింద కనీసం రైతు భరోసా ఇవ్వలేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. సకాలంలో రైతు బంధు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గమనించి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వారి అక్కసును ప్రతిపక్షాలపై చూపిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, వారు చెప్పుకోవడానికి ఏమీ లేక ప్రతిపక్షాలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని, బి ఆర్ ఎస్ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇదంతా ప్రజల మనసును దారి మళ్లించడంలో భాగమే అని శ్రీనివాస్ గౌడ్ మండిడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

## ఆకట్టుకున్న ఎయిర్ షో.. విన్యాసాలు అదుర్స్

### స్వయంగా వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి
### కన్నులపండువగా సాంస్కృతిక కార్యక్రమాలు
### నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంసిద్ధం

**హైదరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) :**


కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకలు రెండో రోజు(ఆదివారం) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ షోను సీఎం సందర్శించారు. ఈ సందర్భంగా విన్యాసాలు అబ్బురపరిచాయి. కెప్టెన్ అజయ్ దాశరథి నేతృత్వంలో వైమానిక విన్యాసాలు నిర్వహించారు. సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా వీక్షించారు.

సాయంత్రం నుంచి రాత్రి వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా.. వడ్డే శంకర్ బృందం పాటలు పాడి శ్రోతలను అలరించారు. నీలా అండ్ టీమ్ బోనాలు, కోలాటం ప్రదర్శన అందించారు. మోహిని అట్టం, భరతనాట్యం, థియేటర్ స్కిట్, రాహుల్ సిప్లిగంజ్ అండ్ టీమ్ మ్యూజికల్ నైట్ నిర్వహించి ప్రేక్షకులను సంగీత ప్రపంచంలో ఊర్రూతలూగించారు. పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాటు చేపట్టారు. అయితే ఎయిర్ షోలో తొమ్మిది సూర్యకిరణ్ విమానాలు పాల్గొనగా దీన్ని వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున వచ్చారు. ఈ పర్యవేక్షణ సీఎస్ శాంతి కుమారి కొనసాగించారు.


### నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

సచివాలయంలో నేడు కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సాయంత్రం 6.05 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు. ఐమ్యాక్స్ పక్కన గల హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లో లక్ష మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ తర్వాత ఎన్టీఆర్ మార్గ్‌లో డ్రోన్ షో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా కార్యక్రమాల అనంతరం ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ నేతృత్వంలో సంగీత కచేరీ ఉంటుంది. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులో ఫుడ్ స్టాళ్లతోపాటు హస్తకళల, సాంస్కృతిక, పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.





ఎయిర్‌షో విన్యాసాలు













# సమాజ మార్పునకు సమిష్టి పిలుపు

### భారతీయ అమెరికన్ ఫోరం సమావేశంలో చర్చ



**హైదరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) :** డిసెంబరు 8న భారతీయ అమెరికన్ ఫోరం(ఐఏఎఫ్) ఆధ్వర్యంలో దస్పల్లా హోటల్‌లో నిర్వహించిన సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశం ప్రజాస్వామ్య మూల్యాల రక్షణ, సామాజిక సేవల ప్రాధాన్యత, మరియు సమాజాభివృద్ధి అంశాల చర్చలకు వేదికగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, మరియు వాణిజ్య రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారి విలువైన అభిప్రాయాలు, సూచనలు, ప్రేరణామయ ప్రసంగాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకువచ్చాయి. ఈ సమావేశంలో మహిళా హక్కులు, విద్య, వైద్యం, సమాజ శ్రేయస్సు వంటి ప్రధాన అంశాలపై చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఐఏఎఫ్ తీసుకున్న చర్యలను కూడా ప్రస్తావించారు. అభ్యర్థులను మద్దతు ఇవ్వడంలో, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచడంలో ఈ ఫోరం కీలక పాత్ర పోషించింది.

ఈ కార్యక్రమంలో ఐఏఎఫ్ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ జమీల్ 'భారత అభివృద్ధిలో ప్రపంచ పౌరుల పాత్ర' అన్న అంశంపై ప్రసంగించారు. ప్రతి భారతీయుడు దేశాభివృద్ధికి తన వంతు సహాయం అందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ "భారతదేశంలో సామాజిక ప్రజాస్వామ్య సంస్కరణలు" అన్న అంశంపై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని నొక్కి చెప్పారు.

ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ రాజ్యాంగ సంస్కరణలు, సెక్యులర్ ప్రజాస్వామ్య విలువల అవసరంపై వివరించారు. అంబాసడర్ డాక్టర్ బీఎం వినోద్ కుమార్ విదేశాంగ విధానాల సంస్కరణల ప్రాధాన్యతను చర్చించారు.

తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నెరెళ్ల శారద మాట్లాడుతూ మహిళల భద్రత, సాధికారతపై ప్రసంగిస్తూ, సమాజంలో మహిళల రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అబ్దుల్ అజీం మాట్లాడుతూ మధ్యప్రాచ్యంలో భారతీయుల సమస్యలను, వారి సంక్షేమానికి అవసరమైన చట్టబద్ధ సవరణలను ప్రస్తావించారు.

**ఐఏఎఫ్ గుర్తింపు, సత్కారాలు:**

ఈ సమావేశంలో ఐఏఎఫ్ సమాజంలో తనదైన ముద్రవేసిన ప్రముఖులను సత్కరించి, వారి సేవలను గుర్తించింది. గౌరవనీయ అతిథులు, సామాజిక కార్యకర్తలు ప్రజాస్వామ్య సంస్కరణలు, మహిళల సాధికారత, సమాజ అభివృద్ధి కోసం చేసిన కృషికి ప్రశంసల వర్షం కురిపించారు. ఐఏఎఫ్ తమ శక్తి, సామర్థ్యాలతో సమాజ మార్పులో భాగస్వామ్యం అవుతూనే, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగించడంలో ముందుకు సాగుతోంది. ఈ సమావేశం అందరిలో చైతన్యాన్ని కలిగించి, సమిష్టి కృషితో సమాజాభివృద్ధి సాధించగలమన్న నమ్మకాన్ని చాటిచెప్పింది. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడంలో ఐఏఎఫ్ ఆర్గనైజింగ్ కమిటీ కీలక పాత్ర పోషించింది. అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ జమీల్, ఉపాధ్యక్షురాలు శైలా రావు ఎన్, మహ్మద్ ఫసి ఉద్దీన్, మహ్మద్ హబీబ్ అలీ ఖాన్, అబ్దుల్ హమీద్ ఖాన్, షేఖ్ రహీమ్ పాషా, షేఖ్ అనీఫ్, అబ్దుల్ అజీమ్, ఇతర ఇండియన్ అమెరికన్స్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.




# ఏడాదిలోనే వైద్య, రోగ్య శాఖపై ఏకంగా 10 వేల కోట్లు ఖర్చు

### అంబులెన్స్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** ప్రజాప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రూ.10 వేల కోట్లను ఒక్క వైద్యారోగ్య శాఖపై ఖర్చు చేశారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం లోని మదనపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆదివారం నూతన అంబులెన్స్ ను వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వైద్యంకోసం తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కుంటుపడిన వైద్య రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన చేస్తూ, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్య, రోగ్య శాఖపై ఏకంగా10 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 5 లక్షల నుంచి 10 లక్షల కు పెంచామని, సబ్ సెంటర్లు, పి హెచ్ సి లు, ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలకు, 500 కోట్ల రూపాయలు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు. త్వరలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 2 వేల కోట్ల రూపాయలులతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ కు శంకుస్థాపన చేసుకోబోతున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు కొండా సురేఖకు ఆహ్వానం



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబర్ 8 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో 13 డిసెంబర్ నుండి 19 డిసెంబర్ వరకు జరగనున్న శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈ మేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఆలయ ఈవో శ్యాంసుందర చారి, అర్చకులు ప్రాణేశాచారి, ఆలయ కమిటి సభ్యులు మంత్రి కొండా సురేఖకు కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను ఈవో మంత్రి సురేఖకు వివరించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన కార్యక్రమాలమైన రథోత్సవం, పాల ఉట్లు, హంసవాహన సేవలో పాల్గొనాలని ఆలయ కమిటి మంత్రి సురేఖను కోరింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370

# ఇందిరమ్మ ఇండ్ల కోసం యాప్..



- యాప్‌లో నమోదైతే ఇండ్లొచ్చినట్లేనా..!
- అర్హులను తేల్చితే ఎంపిక చేసేదెవరో..?
- తప్పని రాజకీయ నాయకుల జోక్యం

వనపర్తి, డిసెంబర్ 8 (జనంసాక్షి)

ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను విడుదల చేయడంతో సొంతిల్లు కోసం దశాబ్దాల తరబడి నిరీక్షిస్తున్న పేదల్లో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆశలు రేకిస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో ప్రకటించింది. సరిగ్గా ఏడాదికి ఇందిరమ్మ యాప్‌ను ప్రకటించింది. అయితే ఇందిరమ్మ ఇండ్లు కావాల్సిన వారు యాప్‌లో నమోదు చేసుకోవడానికి పెట్టిన నిబంధన పట్ల పేద ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. జనవరిలో తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులుండగా కొత్తవి ఎందుకు అడుగుతున్నారో అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. పాత దరఖాస్తులు ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ, తెలిసీ తెలియక మళ్ళీ యాప్‌లో నమోదు చేసుకుంటే వాటి పరిశీలనకు అవరోధాలు ఏర్పడి జాప్యం జరగడం ఖాయమని పలువురు మేధావులు విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా అధికారులు ఇల్లిల్లూ తిరిగి అవసరమైన ధృవీకరణ పత్రాలను సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయడానికి ప్రభుత్వం నెల రోజుల గడువుపెట్టడం కూడా మరింత జాప్యానికి తావిస్తోందన్న చర్చ కొనసాగుతోంది ఏదేమైనా తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ ప్రక్రియ దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షులా మారిందనడంలో సందేహం లేదు.

### ఇందిరమ్మ యాప్‌లో నమోదయ్యే వివరాలు

ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపికకు విడుదల చేసిన యాప్ వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందే. దీనిని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా చేసిన అమలు సత్ఫలితాలను ఇచ్చినందున ఇదే పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంచింది. యాప్‌లో 39 అంశాలను జత చేశారు. వీటి ఆధారంగా దరఖాస్తుదారుల వివరాలు సేకరిస్తారు. పరిశీలనానంతరం రూ.5లక్షలను నాలుగు విడతలుగా విడుదల చేస్తారు.

### యాప్‌లోని వివరాలు..

యాప్‌లో దరఖాస్తుదారు పేరు, ఆధార్ కార్డు నంబర్, సొంత స్థలం ఉందా? ఆదాయం ఎంత?, గతంలో ఏదైనా గృహపథకంలో లబ్దిపొందారా? ఇంట్లో వివాహిత జంటల సంఖ్య, ఆ ప్రాంతంలో ఎన్నేండ్లుగా నివసిస్తున్నారు, దరఖాస్తుదారు వికలాంగులా?, అనాథలా,ఒంటరిమహిళలా? వితంతువులా? ట్రాన్స్ జెండర్లా? సఫాయి కర్మాచారులా? బలహీన వర్గాలకు చెందినవారా? తదితర 39 రకాల వివరాలను దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి అధికారులు యాప్లో నమోదు చేస్తారు. వాటి ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తుదారులు అర్హులా? కాదా? అనేది నిర్ధారణ అవుతుంది. దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, ఎలక్ట్రిసిటీ బిల్లు, అడ్రస్ ప్రూఫ్, పాన్ కార్డు, రేషన్ కార్డు, , స్థలానికి సంబంధించిన ఫొటో, జియోకార్డినేట్స్ తదితర ధ్రువీకరణల ఫొటో/ డాక్యు మెంట్లను యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వే అధికారుల విచారణలో మూడు, నాలుగు చక్రాల వాహనాలు, ట్రాక్టర్ వంటి వ్యవసాయ పరికరాలు, కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగా? ఆస్తిపన్ను చెల్లిస్తున్నారా? కుటుంబంలో ఎవరికైనా ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు మంజూరైందా? పరిశీలిస్తారు. ఈ మొబైల్ యాప్ ద్వారా సర్వే ఒక నెలలో పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. తొలివిడత రేషన్ కార్డు, లేకున్నా ఆదాయ సర్టిఫికెట్ ఆధారంగా వర్తింపజేస్తారు.

### ఎంపిక నిబంధనలతో ఆటో, కారు డ్రైవర్ల ఆందోళన

ఇందిరమ్మ ఇండ్ల అనర్హత అంశాల పట్ల వివిధ వర్గాల పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూడు, నాలుగు చక్రాల వాహనాలు ఉంటే అనర్హులుగా పేర్కొనడంతో ముఖ్యంగా ఆటోలు, కారు ట్యాక్సీ, ట్రాక్టర్ తదితర వాహనాల డ్రైవర్ల వంటి వారిలో ఆందోళన నెలకొంది. అయితే ఆదాయాన్ని బట్టే ఎంపిక ఉంటుందని అధికారులు చెబుతున్నారు. నెలకు రూ.500కు మించి విద్యుత్ బిల్లు వచ్చేవారిని అనర్హులుగా ప్రకటిస్తారని చెబుతున్నారు.

### కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకే యాప్

కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి భారీగా నిధులు రాబట్టే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అనర్హులను లబ్ధిదారులుగా గుర్తిస్తే నిధులు ఇవ్వబోమని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే లబ్ధిదారుల గుర్తింపులో జాగ్రత్త అవసరమని రాష్ట్రప్రభుత్వం కలెక్టర్లకు స్పష్టం చేసింది. అందుకే హడ్కో నిబంధనలకు అనుగుణంగా యాప్ ను రూపొందించింది.

### రాజకీయానికి తావు లేకుండా..

యాప్‌లో అర్హులను తేల్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తారని ఇందులో రాజకీయ జోక్యం ఉండదని ప్రభుత్వం పేర్కొనడం శుభ పరిణామమే. కాని వీటిని ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటారనే చర్చ సర్వత్రా కొనసాగుతున్నది. అయితే ఈ ఏడాదికి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇండ్లను ఇస్తామంటున్న ప్రభుత్వం ఏ ప్రాతిపదికన కేటాయిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

### నాలుగు విడతలుగా నిధుల విడుదల

లబ్దిదారుల ఎంపిక అనంతరం మొత్తం నాలుగు విడతలుగా రూ.5 లక్షలను విడుదల చేస్తారు. బేస్మెట్ లెవల్లో రూ.లక్ష, స్లాబ్ లెవల్కు చేరుకున్నాక రూ.లక్ష, స్లాబ్ వేసేందుకు రూ.2లక్షలు, ప్లాస్టింగ్, ఇతరత్రా అన్ని పనులూ పూర్తయ్యాక మరో రూ.లక్ష విడుదల చేస్తారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి
- డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చెయ్యాలి
- టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 8 (జనం సాక్షి)

ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం కలిగించే సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రామచందర్ అన్నారు. ఉపాధ్యాయ భవన్ లో టిపిటిఎఫ్ జిల్లా శాఖ సమావేశం అధ్యక్షులు సోమశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయుల హామీలను అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపి ఎస్ విధానాన్ని అమలు చేయాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 కు ముందు నోటిఫికేషన్ల ద్వారా నియామకమైన డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు, ఇతర శాఖల్లోని ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డి ఏ లను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిషన్ వేసి సంవత్సర కాలం దాటిన రిపోర్ట్ తెప్పించుకోకపోవడం గడువు పెంచుతూ పోవడం సరికాదని, వెంటనే రిపోర్ట్ తెప్పించుకుని పీఆర్సీ అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ విద్యారంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు రాజారెడ్డి, సంజీవయ్య, రాంచందర్, లక్ష్మయ్య యాదవ్, భీంవంశీ, భాస్కర్, సుభాష్ బాబు, గీతామాలిని, కంరోద్దీన్, వెంకట్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చయ్య, జనార్దన్ రెడ్డి, నాసర్ పటేల్, మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, బాబు రావ్, విట్టల్, జిల్లా కార్యదర్శులు అశోక్ కుమార్, చంద్రప్రకాశ్, రాంతీర్థ నర్సింలు, సుమలత, బాణోత్ రవీందర్, రాధ, శ్రీనివాసా చారీ, నాగేశ్వర్, పుండరీకం, జగదీశ్వరయ్య మొదలగువారు పాల్గొన్నారు.



# గ్రంధాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు లైబ్రరీ
- సైన్స్ నిరుద్యోగ అభ్యర్థుల వినతి

హైదరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి)

రాష్ట్రంలోని గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ తదితర అనుబంధ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థులు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూమ్ భవన్‌లో వినతిపత్రం అందజేశారు. రేపటి నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో గ్రంథాలయ శాఖ సమస్యల పరిష్కారానికై మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థుల విషయాలను అసెంబ్లీ సెషన్స్‌లో చర్చిస్తానని, సిపిఐ పార్టీ తరుపున నావంతుగా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్తానని వారు హామీ ఇచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, తెలంగాణ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ సంఘం కన్వీనర్ ఆకుల సాయిలు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ విద్యాసంస్థలలో గల ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, గురుకుల పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కళాశాలలు, ఐటిఐ కళాశాలలు, సాంకేతిక కళాశాలలు, మెడికల్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో పౌర గ్రంథాలయంలో గల ఖాళీలుగా ఉన్న లైబ్రేరియన్ మరియు వాటి అనుబంధ పోస్టులు గత 35 సంవత్సరాల నుండి ఎలాంటి ప్రత్యక్ష నియామకాలు చేపట్టకపోవడం వలన పౌర గ్రంథాలయాలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. వాటిలో సిబ్బంది లేక పౌరులకు ఎంతో ఇబ్బందుగా ఉందని, లైబ్రరీ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సేవా పన్ను 8% వసూలు చేస్తున్నప్పటికీ వాటిని లైబ్రరీలకు కేటాయించకపోవడం వలన, వాటిలో అన్ని వసతులు లేక పౌర గ్రంథాలయాలు మూసివేసే పరిస్థితులలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గురుకుల పాఠశాలల్లో నియమించిన ప్రకారమే మిగతా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో లైబ్రరీలను ఏర్పాటు చేయాలని, వాటిలో అర్హతలు గల లైబ్రేరియన్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. శాసన సభ్యులను కలిసిన వారిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, తెలంగాణ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అసోసియేషన్ సభ్యులు ఎం.మంజూల,సుమన్, ఎం.రాము, ఎస్.ప్రశాంత్, ఎస్. శివ, సిద్దుల శివ,బాలబ్రహ్మం పాల్గొన్నారు.



## కోకాపేటలో వీరవనిత చాకలి ఐలమ్మ స్థూపం ఆవిష్కరణ



రాజేంద్రనగర్, డిసెంబర్ 8 (జనంసాక్షి)

తెలంగాణ సాయుధ పోరాటంలో ఎనలేని పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నార్సింగ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు అన్నారు. ఆదివారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో చాకలి ఐలమ్మ స్థూపాం ను తన సొంత వ్యయం రూ.1 లక్ష తో వెచ్చించి, ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ యోధురాలు తెలంగాణ పోరాట పటిమను ప్రపంచవ్యాప్తంగా లేవనెత్తి వీర వనితగా స్ఫూర్తిదాయకమని భావితరాలు దీరవనిత ఐలమ్మ స్ఫూర్తిదాయకమని ఆ జ్ఞాపకం తోనే ఐలమ్మ స్మారక స్తూపంను తన సొంత వ్యయంతో స్తూపం ఏర్పాటు చేశానన్నారు. అనంతరం నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, కౌన్సిలర్లు గంగిడి శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, నాయకులు రాజ్ కుమార్, మైలారం శ్రీనివాస్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు తైక్వాండో క్రీడ దోహదం

**జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్, కోచ్ వెంకటయ్య**

తాండూరు, డిసెంబర్ 8 (జనంసాక్షి)

ఆత్మరక్షణకు తైక్వాండో క్రీడ దోహ దపడుతుందని జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్, నారాయణ పెట్ జిల్లా కోస్గి కోచ్ వెంకటయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని శివమ్ స్కూల్ లో తైక్వాండో క్రీడాకారులకు ఎల్లో, గ్రీన్, బ్లాక్ తదితర బెల్ట్ లు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకరమని. అదేవిదంగా రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో గెలుపొంది తాండూర్‌కి, వారి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతినిత్యం తైక్వాండో ని చేయడం ద్వారా చురుకుగా, ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా బాలికలకి, మహిళలకు ఈ క్రీడా తనను తాను రక్షించుకునేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో క్రీడా కారులు కోచ్ లు ప్రశాంత్ .సోహల్ .కార్తీక్ .ఇబ్రహీం .వారి తల్లితండ్రులు, సీనియర్ జర్నలిస్ట్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# నల్లవాగు ద్వారా 4వేల ఎకరాలకు సాగునీరు

### ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల
### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సిర్గాపూర్, డిసంబర్ 8 (జనంసాక్షి)

నల్లవాగు ప్రాజెక్టు ద్వారా 4 వెల ఎకరాలకు సాగునీరు అందుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్ల వాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి మరియు ఎడమ కాలవల కు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి మరిన్ని ఎకరాలకు నీరు అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యాదవ్ రెడ్డి,గుండు నరేందర్, గుండు మోహన్,బండారి సాయిలు,శ్యామ్ ముదిరాజ్,జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్లొడ్డి తుకారం, వీర చరి, లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఈగ మోగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, నరస గౌడ్,గైనీ హనుమంతు, భూమ్ గోండా,రమేష్,నారాయణ, దేవాదాస్,పండరి, కృష్ణ,తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ,రామ కిషన్, మరియు ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



సిర్గాపూర్, డిసెంబర్ 8 (జనంసాక్షి )

మండల పరిధిలోని సిర్గాపూర్ గ్రామ రైతు వేదికలో సిర్గాపూర్ మండల పరిధలోని పలు గ్రామలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 41 చెక్కులను, సీఎంఆర్ఎఫ్ 35 చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చెక్కులను ఇవ్వకుండా ఇబ్బందుల కలిగించేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ రెడ్డి,కృష్ణ, తేజ రావు, జామిల్,జైరాజ్, జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, భూమ్ గోండ,రమేష్, దేవదస్,మోహన్ రెడ్డి,శ్యామ్ ముదిరాజ్,విఠల్,నరేందర్, జంగం రాములు,వీర చరి, లక్ష్మయ్య,కృష్ణ మూర్తి, యేషప్పా,ప్రజా రావు,మాణిక్,సల్మాన్ పాల్గొన్నారు.

# కొడుకుతో సహా బావిలోకి దూకి తల్లి ఆత్మహత్య..

- ప్రమాదాన్ని పసిగట్టి తప్పించుకున్న కూతురు
- ఒక ఫోన్ కాల్‌తో తన తల్లి ఆత్మహత్య చేసుకున్నట్లు కూతురు వాగ్మూలం
- కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అరుణ్ కుమార్

వికారాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 8 (జనంసాక్షి)

అమ్మ మమ్మల్ని చంపకే... అంటూ ఆ పసివాళ్లు వేడుకున్న ఆ తల్లి కనికరించలేదు. వారి ప్రాణాలు తీయడానికి కర్కశంగా ప్రవర్తించింది. గోరుముద్దలు తినిపించవలసిన తల్లి వారి పట్ల అమానుషంగా వ్యవహరించింది. ఒక్క ఫోన్ కాల్‌తో మనస్థాపానికి గురై ఒక్క క్షణంలో నిర్ణయం తీసుకొని పిల్లల ప్రాణాలను చిదిమి వేయాలని ప్రయత్నించింది. పిల్లలను నమ్మించి బావి దగ్గరకు తీసుకువెళ్లి బావిలో తోసేసే ప్రమాదాన్ని పసిగట్టిన బాలిక తల్లి చెర నుంచి తప్పించుకొని ప్రాణాలు కాపాడుకుంది. జరిగిన దారుణం గురించి గ్రామస్తులకు చెప్పి వచ్చేసరికి కొడుకును బావిలో తోసి తల్లి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ సంఘటన నవాబ్ పేట్ మండలం గేట్ వనంపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే... నవాబ్ పేట పోలీసులు బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఒక ఫోన్ కాల్ ద్వారా తీవ్ర మనస్తపానికి గురైన ఆమె ఇద్దరు పిల్లలను నమ్మబలికి వ్యవసాయ పొలం దగ్గర ఉన్న బావి దగ్గరకు తీసుకువెళ్లి ఇద్దరు పిల్లలను బావిలో తోసేసి తాను బావిలో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేసింది. బావిలో తోసేసి ప్రయత్నాన్ని ముందే పసిగట్టిన కూతురు ప్రజ్వల కేకలు వేసి తల్లి చెర నుంచి తప్పించుకొని పారిపోయింది. గ్రామంలోకి పరిగెత్తి వెళ్లి ఈ దారుణ విషయమై గ్రామస్తులకు చెప్పి వచ్చే లోపు దారుణం జరిగిపోయింది. ఫోన్ కాల్ చేసిన వ్యక్తికి "గుడ్ బై " అంటూ వాట్సప్ మెసేజ్ పెట్టి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియగానే నవాబ్ పేట ఎస్సై అరుణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గేటు వనంపల్లి గ్రామానికి చెందిన ఒక వైట్ కలర్ లీడర్ అరుంధతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో మహిళా పొదుపు సంఘం ద్వారా అరుంధ ఆ వైట్ కలర్ లీడర్‌కు దాదాపు 3 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తల్లి, కొడుకు మృతి చెందగా కూతురు ప్రమాదాన్ని పసిగట్టి ప్రాణాలతో బయటపడింది.కాగా ఫోన్ కాల్ చేసి అరుంధను వేధింపులకు గురిచేసిన వ్యక్తి విషయమై పోలీసులు కూపి లాగుతున్నారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాలను ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు జరుగుతుంది.



## రెండు రోజులు భగీరథ నీళ్ళు బంద్

- ఏఈ పుట్ట వెంకట్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 (జనం సాక్షి)**

మరికల్ నుంచి నారాయణపేట వైపూ ఈ నెల 9 నుంచి 10 సాయంత్రం 6:00గంటల వరకు మొత్తం 24గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందనీ మిషన్ భగీరథ ఏ ఈ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మరిక ల్ నుండి నారాయ ణపేట పోయే దారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతు న్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగు తుందన్నారు.ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుందన్నారు.దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీనియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు ,కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదనీ తెలిపారు.ప్రజలు సహకరించాలని కోరారు.